నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 3 సంచిక: 196 ఆదివారం,10 నవంబర్,2024 పేజీలు - 4 వెల : 3/-




## మాకు మాటలు రావనుకుంటున్నారా?.. అరెస్టులకు భయపడం: కేసీఆర్



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందని ఆ పార్టీ నేతల వద్ద ధీమా వ్యక్తం చేశారాయన. అదే సమయంలో రేవంత్ సర్కార్‌ను ఉద్దేశించి ఘాటుగా వార్నింగ్ ఇచ్చారాయన.శనివారం పాలకుర్తి నియోజకవర్గ నేతలు ఎర్రవెల్లి ఫాంహౌజ్‌లో కేసీఆర్‌తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మళ్లీ ప్రభుత్వంలోకి రాబోయేది మనమే(బీఆర్ఎస్). రాబోయే ఎన్నికల్లో వంద శాతం విజయం మనదే. ప్రజలు ఏం కోల్పోయారో అర్థమైంది" అని అన్నారు. అలాగే.... "ఈ ప్రభుత్వం వచ్చి 11 నెలలైంది. అది చేస్తాం.. ఇది చేస్తాం అని పిచ్చి మాటలు మాకు రావా?. కానీ, మేం మా మేనిఫెస్టోలోచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువగా అడగకుండానే చేశాం. ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. ప్రజలను కాపాడాల్సింది పోయి.. భయపెడతారా?.... ప్రభుత్వంలో ఉన్న వాళ్లు ఎలా మాట్లాడుతున్నారో అందరూ చూస్తున్నారు. కూలగొడతామంటూ పిచ్చిగా మాట్లాడొద్దు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది వాళ్లకు సేవ చేయడానికి. మాకు మాటలు రావనుకుంటున్నారా?. ఇవాళ మొదలుపెడితే రేపటి వరకు మాట్లాడతా. రౌడీ పంచాయితీలు చేయడం మాకు తెలుసు. అరెస్టులకు భయపడేది లేదు" అని కాంగ్రెస్ సర్కార్‌ను, సీఎం రేవంత్‌ను ఉద్దేశించి కేసీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## కేసీఆర్‌పై ఆ మంత్రి వ్యాఖ్యలు అప్రజాస్వామికం: హరీశ్‌రావు



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు మండిపడ్డారు. శనివారం(నవంబర్ 9) నర్సాపూర్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు అప్రజాస్వామికం.రాష్ట్రంలో పాలనను గాలికి వదిలేసిన మంత్రులు, ముఖ్య మంత్రి గాలిమెటార్‌లలో తిరుగుతున్నారు. మూసీ దుస్థితికి కారణం కాంగ్రెస్,తెలుగుదేశం పాలనే. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మూసీ నది సమస్యలపై పాదయాత్రకు తాను సిద్ధం. మూసి కంపు కంటే రేవంత్‌రెడ్డి నోటీ కంపు ఎక్కువ.? కేటీఆర్‌పై కక్ష సాధింపుతోనే ప్రభుత్వం కుట్ర పన్నుతోంది. ప్రజాబలంతోనే కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొంటాం'అని హరీశ్‌రావు అన్నారు.కాగా, మూసీ పాదయాత్ర సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో శుక్రవారం నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే.

## తెలుగు రాష్ట్రాలమధ్య మరోసారి జల వివాదం?.. నాగార్జునసాగర్ వద్ద ఉద్రిక్తత



తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదం తలెత్తింది. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారుల మధ్య మళ్లీ ఘర్షణ చోటు చేసుకుంది. నాగార్జునసాగర్ మీటర్ రీడింగ్ కోసం వెళ్లిన తెలంగాణ అధికారుల బృందాన్ని ఏపీ ఇరిగేషన్ అధికారులు అడ్డుకోవడంతో గొడవ జరిగింది.రైట్ కెనాల్ వద్ద మీకేం పనంటూ తెలంగాణ అధికారులను ఆంధ్రప్రదేశ్ అధికారులు అడ్డుకున్నారు.ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య ఈ విషయమై వాగ్వాదం జరిగింది. ఏపీ అధికారుల తీరుపై కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కేఆర్ఎంబీ)కి తెలంగాణ ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు.

## శ్రీశైలం ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధికి మంత్రులతో కమిటీ : చంద్రబాబు



అమరావతి : తిరుమల, తిరుపతి దేవస్థానం మాదరిగా శ్రీశైలం ఆలయం అభివృద్ధికి మంత్రులతో కమిటీని వేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ కమిటీలో మంత్రులు పవన్ కల్యాణ్, ఆనం రాంనారాయణరెడ్డి, దుర్గేశ్, జనార్దన్ రెడ్డి, జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారని వివరించారు.విజయవాడ నుంచి శ్రీశైలం వరకు సీప్లేన్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం అదే ప్లేన్‌లో శ్రీశైలం వరకు వచ్చి శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు, అధికారులు సీఎంకు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం చంద్రబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మంత్రులతో కమిటీ స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల సలహాలు తీసుకుని శ్రీశైలం ప్రాంతం దైవక్షేత్రంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించి ఇచ్చే నివేదిక ఆధారంగా ముందుకు వెళ్తామని వివరించారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణ పరిస్థితులు ఉంటే పరిశ్రమలు, పర్యాటక రంగం, ఆధ్యాత్మిక కేంద్రాలు అభివృద్ధి చెందుతాయని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు . దీని వల్ల స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని వెల్లడించారు.శ్రీశైలం ప్రాంతంలో నల్లమల టైగర్ సఫారి చేయగలిగితే పర్యాటక రంగానికి ఊతమొస్తుందని అన్నారు. తిరుపతి మాదిరిగా సున్నిపేటను నివాస ప్రాంతంగా మార్చి వసతులు కల్పించేందుకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం ఉంటే పరిశ్రమలు, పర్యాటక రంగం, ఆధ్యాత్మిక కేంద్రాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో తప్పులు పోస్టింగులు పెట్టే ఏ పార్టీ లో ఉన్నవారినైనా ఊరుకోబోమని హెచ్చరించారు. చివరికి వైసీపీలో ఉన్న ఆడబిడ్డలు, తల్లులపై కూడా పెట్టే పోస్టింగులపై సహించబోమని అన్నారు. పోలీసు అధికారులు లాలుచి పడి చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే అదే వారికి చివరిరోజు అవుతుందని హెచ్చరించారు.

## ప్రధాని మోదీ ఆ ట్వీట్‌ను డిలీట్ చేశారు: సీఎం రేవంత్



మహారాష్ట్రలో బీజేపీ నేతలు కొద్దిరోజులుగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం(నవంబర్ 9)రేవంత్‌రెడ్డి ముంబైలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ'ప్రధాని మోదీ కూడా తెలంగాణలో కాంగ్రెస్ గ్యారెంటీల అమలుపై అబద్ధాలు చెప్పడం మొదలుపెట్టారు.మోదీ అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే..మేం నిజాలు చెబుతూనే ఉంటాం..అందుకే నేను మహారాష్ట్ర ప్రజలకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల అమలుపై నిజాలు చెప్పడానికి ఇక్కడకు వచ్చా.దేశంలో మహారాష్ట్రలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు జరిగాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్లచట్టాలు తెచ్చి అదానీ,అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. తెలంగాణలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చాం.ఇచ్చిన మాట ప్రకారం 25 రోజుల్లో 22,22,067 మంది రైతులకు రూ.17,869 కోట్లు మాఫీ చేశాం. ఎవరికైనా వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం. తెలంగాణ రైతుల విషయంలో మోదీ విమర్శలకు సరైన సమాధానం ఇచ్చాం. ఆ తర్వాత ప్రధాని తన ట్వీట్ ను డిలీట్ చేసుకున్నారు. ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. మహాలక్ష్మీ పథకం ద్వారా రూ.500లకే గ్యాస్ అందిస్తున్నాం. ఇప్పటివరకు దాదాపు 50 లక్షల మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా లబ్ది పొందుతున్నారు.వరికి రూ.500 మద్దతు ధర అందిస్తున్నాం. కోటి 4 లక్షల మంది మహిళలు ఈ పది నెలల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వినియోగించుకున్నారు. ఇందుకోసం రూ.3541 కోట్లు ఆర్టీసీకి మా ప్రభుత్వం అందించింది.సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం.ఎంతో ఘనత ఉన్న మహారాష్ట్ర ఎవరి చేతుల్లోకి వెళ్లకూడదు. మహారాష్ట్రకు రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు మోదీ గుజరాత్‌కు తరలించుకొని పోయారు.మిమ్మల్ని మోసం చేసిన బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించండి'అని రేవంత్‌రెడ్డి మహారాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి.. కేటీఆర్ రియాక్షన్



ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. "ఎమ్మెల్యే అని చూడకుండా పోలీసులు దాడి చేశారు. ప్రశ్నిస్తే దాడి చేయడం ఇందిరమ్మ రాజ్యమా?." అంటూ ఆయన మండిపడ్డారు.పెద్దల మెప్పు కోసం పోలీసులు ఓవరాక్షన్ చేస్తే మేం వచ్చాక మిత్తితో సహా చెల్లిస్తామంటూ ఆయన వార్నింగ్ ఇచ్చారు. కౌశిక్‌రెడ్డి అంటే రేవంత్‌కు భయం పట్టుకుందని.. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ భయపడదు" అని కేటీఆర్ స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో దళితబంధు కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేపట్టిన ధర్నా కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. కౌశిక్‌రెడ్డి, నిరసనకారులను పోలీసులు అరెస్ట్ చేయగా, ఈ క్రమంలో కౌశిక్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే ఆయన్ను స్థానిక ఆస్పత్రికి తరలించారు. దరఖాస్తుదారులతో కలిసి ధర్నా కోసం అంబేద్కర్ చౌక్ కు వెళ్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, దరఖాస్తుదారులను పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు, నిరసనకారులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది.

## భారత పరిశ్రమలకు రతన్ టాటా ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తారు: ప్రధాని మోదీ



భారత పరిశ్రమలకు రతన్ టాటా ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రతన్ జీని గుర్తు చేస్తూ ప్రధాని మోదీ ఇవాళ నివాళి సందేశం వినిపించారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆయన ఆ ఆర్టికల్‌ను పోస్టు చేశారు.టాటా సంస్థల అధినేత రతన్ టాటా మృతిచెంది నెల రోజులు కావస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ.. ఓ ఆర్టికల్ రాశారు. దిగ్గజ వ్యాపారవేత్త రతన్ టాటాకు తన వ్యాసంతో నివాళి అర్పించారు. సమాజంలోని అన్ని రంగాలు రతన్ టాటా లేని లోటును ఫీలవుతున్నాయన్నారు. సీజనల్ వ్యాపారవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ప్రొఫెషనల్స్ ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటిస్తున్నట్లు చెప్పారు. పర్యావరణం, దాతృత్వం పట్ల శ్రద్ధ ఉన్నవాళ్లు కూడా రతన్ మృతితో విషాదంలో ఉన్నట్లు రాశారు. ఈ దేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా రతన్ మరణం అందర్నీ కలిచివేసిందన్నారు.యువతకు రతన్ ప్రేరణగా నిలిచారన్నారు. భారతీయ సంప్రదాయాలను ఎందరికో పరిచయం చేశారని, సమగ్రతకు.. సేవకు ఆయన కట్టుబడి ఉన్నట్లు మోదీ తెలిపారు. రతన్ నాయకత్వంలో టాటా గ్రూపు కొత్త తీరాలకు వెళ్లిందన్నారు. విశ్వాసం, గౌరవం, నమ్మకాన్ని ఆ సంస్థ పొందిందన్నారు. సాధించిన ఘనతల పట్ల ఆయన వినయంగా ఉండేవారన్నారు. మరొకరి ఆశయాలకు మద్దతు ఇవ్వడం ఆయన ఉత్తమ లక్షణమన్నారు. భారత్‌లో స్టార్టప్ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంతో రతన్ టాటా మెంటర్‌గా వ్యవహరించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. స్టార్టప్‌లకు ఊతం ఇవ్వడం వల్ల.. ఆవిష్కరణలు, పారిశ్రామీకరణల్లో కొత్త సంస్కృతి ఏర్పడిందన్నారు. రతన్ చూపిన పాజిటివ్ సంకేతం .. రాబోయే దశాబ్దాల్లో ఇండియాను మరింత తీర్చిదిద్దుతుందని ఆశిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు.ప్రపంచస్థాయికి తగ్గట్లుగా బెంచ్‌మార్క్‌లను సెట్ చేయాలని భారతీయ వ్యాపారవేత్తలను రతన్ ప్రోత్సహించినట్లు ప్రధాని తన వ్యాసంలో వెల్లడించారు. ప్రపంచ స్థాయి సదుపాయాలు కల్పించడంలో.. రతన్ విజన్.. భారత భవిష్యత్తు నాయకులకు ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తుందని ఆశించారు. బోర్డురూమ్‌లకో లేక మనుషులకు సాయం చేయడమే కాదు.. ఆయన గొప్ప జంతు ప్రేమికుడు అని కూడా తెలిపారు.

## 2025 సెలవుల్ని ప్రకటించిన తెలంగాణ సర్కార్




వచ్చే ఏడాది సెలవులపై తెలంగాణ ప్రభుత్వం ప్రకటన చేసింది. 2025లో ప్రభుత్వ సెలవులతో కూడిన జీవోను ఇవాళ విడుదల చేసింది. ఇందులో 27 జనరల్, 23 ఆప్షనల్ హాలీడేస్ ఉన్నాయి.వచ్చే ఏడాదిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ తేదీ(జూన్ 2) సెలవుల జాబితాలో లేకపోగా.. బోనాల కోసం జులై 21వ తేదీని సెలవుగా ప్రకటించింది.

# అభివృద్ధికి నిధులు కేటాయించండి

**– జలమండలి ఎండికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భారతీ నగర్, రామచంద్రపురం, పటాన్చెరు డివిజన్లో పరిధిలో జలమండలి ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు 13 కోట్ల 20 లక్షల రూపాయలు నిధులు కేటాయించాలని ఆ శాఖ ఎండి అశోక్ రెడ్డిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డివిజన్లో పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. బల్దియ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు, పాత కాలనీలలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రణాళికల సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. వీటితోపాటు గతంలో జలమండలికి కేటాయించిన ఆర్ హెచ్ సి ప్రాంతంలో ఆసుపత్రి సేవలు లేనందున స్థానిక అవసరాల కోసం జిహెచ్ఎంసి కి కేటాయించాలని కోరారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**– మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తిలో సమగ్ర కుటుంబ సర్వేను కౌన్సిలర్ చంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివరాల సేకరణ నిమిత్తం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగంగా సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ కుల గణనతో ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. తద్వారా పథకాలు, కార్యక్రమాల అమలుకు ప్రభుత్వానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఇంటికి వచ్చే సర్వే బృందాలకు సమగ్ర వివరాలను అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ వినోద్, స్థానిక నాయకులు రవీందర్ రెడ్డి,సందేశ్, ఎన్యుమరేటర్లు జోత్స్నా ఝాన్సీ,రాణి, జ్యోతి, మల్లన్నబస్తి వాసులు పాల్గొన్నారు.

# కండ్లకోయలోని సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్






మేడ్చల్ వాస్తవ తెలంగాణ. గెలుపోటములను క్రీడాకారులు సహజంగా తీసుకొని మరింత ఎత్తుకు ఎదగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద లు సూచించారు. మేడ్చల్ మండలం కండ్లకోయలోని సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన 68వ ఎస్జిఎఫ్ తెలంగాణ స్టేట్ లెవెల్ అండర్ –14 (బాయ్స్, గర్ల్స్) బాస్కెట్ బాల్ టోర్నమెంట్ మరియు సెలక్షన్స్ 2024 – 25 క్రీడా కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాకారుల నుంచి మార్చ్ ఫస్ట్ తో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రీడాకారుల్లో చురుకుదనం, మానసిక ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు. అనంతరం మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద లు మాట్లాడుతూ సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్ల పుణ్యమా అని విద్యార్థులకు క్రీడలపై మక్కువ తగ్గిందన్నారు. ఈ టోర్నమెంట్ లో రాష్ట్రం నుండి 10 జిల్లా టీంలు పాల్గొన్నాయని, ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన టీమ్ లు ఛత్తీస్ ఘడ్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సహజంగా తీసుకొని మరింత ముందుకు వెళ్లేందుకు శ్రమించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ రాహుల్, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నకేశవ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య, సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ సరిత కుమార్, ప్రిన్సిపల్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# టీ యూ టీ ఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ రంగారెడ్డి జిల్లా : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీ యూ టీ ఎఫ్ స్థాపించి 13 వసంతాలు పూర్తైన సందర్బంగా నవంబర్ 10వ , తేదీన ఆదిలాబాద్ జిల్లాలో టీ యూ టీ ఎఫ్ 6వ ,రాష్ట్ర మహా సభ జరగనున్న సందర్బంగా శంకర్పల్లి మండలం జడ్పీహెచ్ఎస్ పర్వేద చేవెళ్ల, మండలం జడ్.పి.హెచ్.ఎస్ గుండాల షాబాద్, మండలం జడ్.పి.హెచ్.ఎస్ తాళ్లపల్లి కొందుర్గు మండలం ప్రాథమిక పాఠశాల రేగడి చిలకమర్రి, ప్రాథమిక పాఠశాల ముట్పూర్, ప్రాథమిక పాఠశాల ఉమ్మెత్యాల్,, ప్రాథమిక పాఠశాల లాలాపేట్ అదేవిధంగా ఫారుక్ నగర్ మండల్ ప్రాథమిక పాఠశాల పి ఆర్ జి తాండ అదే విధంగా తిమ్మాజీ పల్లి తాండ .పాఠశాలలో రాష్ట్ర మహాసభలు పోస్టర్ను జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్ పాషా అదేవిధంగా వివిధ మండల బాధ్యులైన శంకర్పల్లి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి శివానందం, షాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగులయ్య , రామశర్మ కొందుర్గు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. దేవేందర్ రెడ్డి, కె. నారాయణ మరియు, ఫారుక్ నగర్ మండల బాధ్యులు సుదర్శన్, మనీల నాయకులు నరేందర్ రెడ్డి, కలసి ఆయా మండలాలలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు రాజు, మంజుల, కళావతి యూసుఫ్ నాగిరెడ్డి జగదీష్, భారతి , మాధవి, విజయలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, విగ్నేశ్వరి. అరుంధతి, మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి ప్రవాస భారతీయుల సేవలు ప్రశంసనీయం

**– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ప్రవాస భారతీయులు సంపూర్ణ సహకారం అందించడం ప్రశంసనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు పట్టణానికి చెందిన ప్రవాస భారతీయులు ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అన్నదమ్ములు గత 30 సంవత్సరాలుగా అమెరికాలో నివసిస్తూ, తాము చదువుకున్న పటాన్చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వ్యాసరచన ఉపన్యాస పోటీల విజేతల బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గత మూడు సంవత్సరాలుగా పాఠశాలలో వృత్తి నైపుణ్య శిక్షకురాలు, ప్రత్యేక ఉపాధ్యాయురాలు, స్కావెంజర్ల కు సంబంధించిన జీతభత్యాలు అందించడంతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్పందన, ప్రభాస్ భారతీయులు వెంకటేష్ గౌడ్, ఆనంద్ గౌడ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలి

**– సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్**



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:శనివారం నాడు భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం 1969 నుండి ప్రతిఘటన పోరాట పంథా మార్గంలో పోరాడి అమరులైన అమరవీరులను స్మరిస్తూ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 1 నుండి 9 వరకు జరుగుతున్న అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఎన్టీపీసీ ఆఫీసులో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.భారతదేశంలో వర్గాలు లేని ఒక నూతన సమాజాన్ని ఆవిష్కరించడం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పనిచేస్తూ, అర్ధవలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను కూకటివేళ్ళతో కూల్చివేయాలనే లక్ష్యంతో అనేకమంది ఈ దేశంలో పని చేశారన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో యు రాములు, కె కుమార స్వామి, మొండన్న, పెండ్యాల నారాయణ, శ్రీధర్ రాజమల్లు, కొమరయ్య, కంది రాజారత్నం, మేకల రాజన్న, బుషిపాక దేవన్న, కోల నరసయ్య, కత్తెరమల్ల పోచన్న ఇలా అనేకమంది సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా పార్టీలో కొనసాగుతూ విప్లవోద్యమంలో పనిచేస్తూ అమరులైనారన్నారు. వారి ఆశయాలను సాధించడమే మన లక్ష్యం అన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సనాతనధర్మాల పేరుతో, మతోన్మాద భావజాలంతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి తమ రాజకీయ ప్రాబల్యం కోసం ప్రజా వ్యతిరేకమైన దుర్మార్గమైన చట్టాలను తీసుకువచ్చి దేశ సంపదను కొల్లగొడుతున్నారన్నారు. కార్పొరేట్ వ్యవస్థను, ప్రైవేటు కంపెనీలను ప్రోత్సహిస్తూ విదేశీ పెట్టుబడులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. దేశంలో ప్రజలు కూడు, గుడ్డ, నీడ లేక దున్నేవానికి భూమి లేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. దోపిడీ లేని ఒక నూతన వ్యవస్థను ఏర్పాటు చేయడమే అమరవీరుల ఆశయాలను కొనసాగించడం అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు జిందం రాంప్రసాద్ తోకల రమేష్ గుమ్మడి వెంకన్న గొల్లపల్లి చంద్రయ్య ఆడెపు శంకర్ గూడూరు వైకుంఠం వేముల లక్ష్మణ్ కలువల రాయమల్లు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు

# సామజిక సర్వే తో అట్టడుగు వర్గాల అభివృద్ధి

**– దామోదర్ రాజనర్సింహ,వైద్య ఆరోగ్యశాఖామాత్యులు**



సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి పట్టణం లోని విద్యానగర్ కాలనీ, వార్డు నెం 32 లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియ లో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, గారి కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్ నమోదు చేశారు. సర్వే ప్రక్రియలో విద్యానగర్ లో గల ఇంటి నుండి మంత్రి స్వయంగా తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయడం ద్వారా ప్రజలకు సర్వే యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, ఈ సర్వే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర సమాచారాన్ని సేకరించడానికి, ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని సమీకరించడానికి మేలైన అవకాశం అని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను సక్రమంగా, సమగ్రంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి అసలు పరిస్థితులను అర్థం చేసుకోవడంలో సహాయ పడుతుందని తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారంతో ప్రభుత్వ విధానాల రూపకల్పన, కొత్త పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం సులభం అవుతుందని అన్నారు . ఈ సర్వేలో ప్రజలందరూ పాల్గొని పూర్తి సమాచారం అందించాలని సూచించారు . సర్వే ద్వారా ప్రభుత్వం సమాజంలో వివిధ వర్గాల పరిస్థితులను బాగా అర్థం చేసుకోవడమే కాకుండా వారికి సరైన మద్దతు, అవకాశాలు అందించడం కూడా సాధ్యమవుతుందని వివరించారు. సర్వే ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించడం ద్వారా, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ,ఇతర సామాజిక సమస్యలను అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. సర్వేలో వివిధ వర్గాలకు చెందిన కుటుంబాల పూర్తి వివరాలను సేకరించడం జరుగుతుందని, సేకరించిన సమాచారంతో ప్రభుత్వం వారి అవసరాలకు తగిన విధంగా సహాయం చేయగలదని మంత్రి తెలిపారు. ప్రజల చురుకైన పాత్రతో, ప్రభుత్వం వారికి కావలసిన అవకాశాలను కల్పించగలగడం సాధ్యమవుతుందని, ప్రజల సహకారమే ప్రభుత్వానికి నిజమైన మార్గదర్శకం అని మంత్రి అన్నారు . సర్వే అధికారులను మంత్రి అభినందించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎన్యూమరేటర్, అధికారులు, తదితరులు సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు .

# మాజీమంత్రి హరీష్ రావుకు ఘనంగా తేనేటి విందు

**– బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజీఆర్ ట్రస్ట్ అధినేత బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి నివాసంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసేపు పార్టీ నాయకులు కార్యకర్తలతో ముచటిస్తూ ఫోటోలు దిగారు. ఎప్పటికప్పుడు నూతన ఉత్సాహంతో ముందుకు సాగాలని. రైతులకు అండగా నిలవాలని నాయకులకు కార్యకర్తలకు ఆదేశించారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, గుమ్మడిదల మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ మొగులయ్య,మల్లేష్ గౌడ్, నక్క వెంకటేష్, నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న హరీష్ రావుకు ఘనస్వాగతం

**– బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారంలో నిర్వహించిన రైతు ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును గుమ్మడిదల మండల కేంద్రంలోని టోల్గేట్ వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాజీ జడ్పీటిసి కోలన్ బాల్రెడ్డి జిన్నారం వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి ఆయనతోపాటు ధర్నాలో పాల్గొనేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల్లో కెసిఆర్ రైతులకు అందించిన సంక్షేమ పాలనను పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం గత 9 నెలల్లో పూర్తిగా విస్మరించిందని అన్నారు. రైతుబంధు రైతు భీమా పథకాలను అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని.. రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందని వాపోయారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు ప్రభుత్వం నుండి అందే అన్ని రకాల సంక్షేమ పథకాలు అందేంతవరకు వారికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వేణు, మురళి, వెంకటేష్ ,మొగులయ్య, మల్లేష్ గౌడ్, సంతోష్ రెడ్డి ,దేవేందర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్, గోపాల్ ,రమేష్ ,వినోద్, నాగేష్ గౌడ్, వాసు దేవ రెడ్డి, పద్మా రెడ్డి ,సత్తయ్య, యాదగిరి, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరూఓటరుగా నమోదు చేసుకోవాలి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం – 2025 క్యాంపెయిన్ ను అర్హులైన జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆర్డీవో రమాదేవి తెలిపారు.. ఇప్పటికే 18 సంవత్సరాలు నిండిన వారు (లేదా) 01 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. శనివారం %ూా% నెం.139 మరియు 140 మెదక్ టౌన్ మరియు మండలంలో ప్రత్యేక ప్రచార దినాన్ని ఆర్డీవో రమాదేవి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫారం 6– కొత్తఓటరుగానమోదుచేసుకోవడానికి,ఫారం 7లి– జాబితాలో అభ్యంతరాలు తెలపడానికి, ఫారం 8– ఓటరు వివరాల్లో సవరణలు చేయడానికి (ఇంటి చిరునామా మార్పు, సవరణలు, కొత్త %జూ×జ%, దివ్యాంగులుగా గుర్తింపు మొదలైనవి). అని తెలిపారు.ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలు:లి ఈ నెల 9, 10 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ స్థాయి అధికారులు (%దీూా%) ఆయా పోలింగ్ బూత్ ల వద్ద అందుబాటులో ఉంటారని, ఓటరు వివరాలను సరిచేసుకోవడం (లేదా) కొత్త ఓటరుగా నమోదుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటరుగా నమోదు చేసుకునే మరిన్ని మార్గాలు:లి %జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా (లేదా) %ఎశీవతీ ఎవశ్రీజూశ్రీఱఅవ% మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరుగా సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు ఆర్ ఐ లక్ష్మణ్ కిషోర్ చంద్రశేఖర్ రవి పాల్గొన్నారు

# తెలంగాణలో వారందరికీ గుడ్ న్యూస్

తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ దారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. ఇక మీదట మెడికల్ బిల్లుల రియింబర్స్ మెంట్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరమే లేని సౌలభ్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇక నుంచి మొత్తం ఆన్లైన్ ద్వారానే మెడికల్ బిల్లులను సబ్మిట్ చేయాలని.. తద్వారా నిధుల మంజూరు ప్రక్రియ మరింత వేగవంతమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇకపై ఉద్యోగులు మెడికల్ రియంబర్స్మెంట్ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఉద్యోగ సంఘాలు.. హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖకు ప్రభుత్వం ఆదేశాలు కూడా జారీ చేసింది. అయితే.. దీనిపై అతి త్వరలోనే కార్యాచరణ సైతం చేపట్టనున్నట్లు సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం మెడికల్ రియంబర్స్మెంట్ కోసం ఆస్పత్రికి సంబంధించిన బిల్లులను నేరుగా తీసుకొని పరిశీలించేవారు. అయితే.. ఇకపై ఆన్లైన్ ద్వారా మాత్రమే మెడికల్ బిల్లులను సబ్మిట్ చేయాలని.. తద్వారా పని ఇంకాస్త వేగవంతం పూర్తవుతుందని.. ఫలితంగా డబ్బులు కూడా త్వరగా అందుతాయని అధికారులు వివరిస్తున్నారు. గతంలో నేరుగా ఆస్పత్రి బిల్లులను సబ్మిట్ చేయడం వల్ల.. వాటిని పరిశీలించి, ఫండ్ రిలీజ్ చేసేందుకు ఎక్కువ సమయం పట్టేదని.. ప్రస్తుతం ఆన్లైన్ ద్వారా తీసుకోవడం వల్ల పనితీరు వేగవంతమయ్యే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. ఫలితంగా.. ఉద్యోగులు, పెన్షన్ దారులకు వైద్య చికిత్స సమయంలోనే డబ్బులు వేగంగా అందే ఛాన్స్ ఉందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 నుంచి 30 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఉన్నట్టు అంచనా. గతంలో ఎవరైనా అనారోగ్యం బారినపడి ఆసుపత్రి పాలైనా లేదా ఏదైనా ఆపరేషన్లు చేయించుకున్నా.. ప్రభుత్వం నుంచి మెడికల్ రియంబర్స్మెంట్ చేసేది. అయితే.. 50 వేల రూపాయల చికిత్సకు సంబంధించిన మెడికల్ బిల్లులను జిల్లా స్థాయిలో సబ్మిట్ చేయాల్సి వచ్చేది. ఇక 2 లక్షల రూపాయలు దాటిన బిల్లులను డీఎంఈ స్థాయిలో మంజూరు చేయాల్సి వచ్చేది. అంతకు మించిన బిల్లులను సర్కారు ప్రత్యేకంగా వేసిన కమిటీ పరిశీలించాల్సి వస్తుంది. అయితే ఈ ప్రక్రియ చాలా సమయంలో కూడుకున్నది. ఈ పద్ధతి వల్ల ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం కూడా ఉంది.

# జగన్ హయాంలోనే దుర్మార్గ పాలన

-మొదటిపేజీ తరువాయి

ఓటర్లు ఎన్నికల్లో వాతలు పెట్టి ఇంటికి పంపించారన్నారు. దుర్మార్గులకు అధికారం ఇవ్వడమే ప్రజలు చేసిన తప్పన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని, దీంతో కేంద్రం నిధులు ఇవ్వని పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను నాశనం చేశారని చంద్రబాబు విమర్శించారు. జగన్ అరాచక పాలనతో పోలవరం వెనక్కి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో రహదారులను గోతుల మయం చేశారన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి గత వైసీపీ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకుందని ఆరోపించారు. తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి విద్యుత్తు ఛార్జీలు పెరగవని తాను హామీ ఇస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగానే ఇటీవల విద్యుత్తు ఛార్జీలు పెరిగాయన్నారు.

రాష్ట్రంలో తొలి జీఐఎస్ విద్యుత్ ఉపకేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోత్సవం చేశారు. తాళ్లాయపాలెంలో రూ.505 కోట్లతో నిర్మించిన 400/220కేవీ గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్? ప్రారంభించారు. ఇక రాజధాని అమరావతికి అంతరాయం లేని కరెంట్ సరఫరా కానుంది. రాజధానికి ఇప్పటివరకు తాడికొండ కేంద్రం నుంచి కరెంట్ సరఫరా అవుతోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు జీఐఎస్‌తో కలుపుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 5 సబ్‌స్టేషన్లను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. మొత్తంగా 14 సబ్‌స్టేషన్లు, లైన్ల నిర్మాణాలకు సంబంధించి సీఎం భూమి పూజ చేశారు. విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో భాగంగా ఏపీ ట్రాన్స్‌కో నూతన సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేసింది. మరోవైపు రూ.5407 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్, గుంటూరు, చిత్తూరు, నంద్యాల, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, అనకాపల్లి, కృష్ణా, ప్రకాశం, తిరుపతి, కడప జిల్లాల పరిధిలోని 132/33 కేవీ, 220/132 కేవీ, 400/220 కేవీ, వివిధ సామర్థ్యాలతో సబ్?స్టేషన్లు/లైన్లను నూతనంగా ఏర్పాటు చేయనున్నారు.

విద్యుత్ రంగంలో నూతన సంస్కరణల వల్ల నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. లో ఓల్టేజ్, షార్ట్ సర్క్యూట్




సమస్యలు తాజా విధానంలో గణనీయంగా తగ్గుతాయన్నారు. ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా ఎంతో లాభసాటిగా ఉంటుందని చెప్పారు. బేతంచర్ల సబ్ స్టేషన్ గత ఐదేళ్లు వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. అన్ని ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే విధానానికి శ్రీకారం చుడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు.

అంతకుముందు వివిధ ప్రాంతాల్లో వర్చువల్‌గా సబ్‌స్టేషన్ల ప్రారంభించిన చంద్రబాబు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో మాట్లాడారు. ఇచ్చాపురం సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎంపీ ఎక్కడా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పిలిచారా లేదా అని కలెక్టర్‌ని అడిగారు. ఎంత బిజీగా ఉన్నా ప్రజలకి దూరం అవకూడదంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును ఉద్దేశించి సీఎం వ్యాఖ్యానించారు. జూమ్‌లో అయినా జాయిన్ అవ్వాల్సిందని చంద్రబాబు సూచించారు.

మరోవైపు రాబోయే రోజుల్లో కరెంట్ డిమాండ్ దృష్ట్యా విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై విద్యుత్ సంస్థలు దృష్టి సారించాయి. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్?ని తీర్చే దిశగా చర్యలు చేపట్టనున్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కూడా వృద్ధిని సాధించడంలో నాణ్యమైన నమ్మకమైన 24/7 గంటల కరెంట్ సరఫరాలో కీలక పాత్ర పోషించనున్నాయి. ఏపీలో గణనీయంగా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం క్రమక్రమంగా అడుగులు ముందుకు వేస్తోంది. ఇందులో భాగంగా రాజధాని ప్రాంతంలో తాళ్లాయపాలెంలో 400/220 కెవి గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ ఉపకేంద్రాన్ని సర్కార్ నిర్మించింది. ఈ కేంద్రాన్ని ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ తాళ్లాయపాలెంలో ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు రాజధాని ప్రాంతానికి 220/132/33కేవీ తాడికొండ కేంద్రం నుంచి కరెంట్ సరఫరా అవుతోంది. ప్రస్తుతం నిర్మించిన 400/220 విద్యుత్ కేంద్రంతో పాటు నేలపాడులో 220/33 కేవీ విద్యుత్ కేంద్రాన్ని కూడా నిర్మించాలని సర్కార్ నిర్ణయించింది. వీటి ద్వారా రాజధాని ప్రాంతంలోని అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అవుతుంది.

# గ్రామ వాలంటీర్ల అంశమే లేదు

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి ఆదేశాలు లేని కారణంగా వారికి ఏమీ చేయలేకపోతున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సర్పంచుల సంఘాల నేతలతో మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం అయ్యారు.

సర్పంచుల సంఘాలు లేవనెత్తిన సమస్యలు, డిమాండ్లపై చర్చించారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని గ్రామ సర్పంచి పరిధిలోకి తీసుకురావాలన్న డిమాండ్?పై స్పందించారు. సచివాలయ సిబ్బందిని గ్రామ పంచాయతీ పరిధిలోకి తెచ్చేందుకు అభ్యంతరం లేదన్నారు. గ్రామాల స్వయం సమృద్ధి కోసం మొక్కల పెంపకాన్ని భారీ స్థాయిలో చేపడుతున్నట్లు వివరించారు. కలప ద్వారా వచ్చే ఆదాయంతో పంచాయతీలకు నిధుల కొరత లేకుండా చూస్తామన్నారు.

ఆయన సహకారంతోనే గ్రామాల అభివృద్ధి: సర్పంచుల కోసం అమరావతిలో రెండు ఎకరాల్లో కమ్యూనిటీ హాలు, శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీల ఖాతాకే జమ చేస్తున్న విషయం గుర్తు చేశారు. సర్పంచుల డిమాండ్లలో కీలకమైనవి గుర్తించి పూర్తిచేశామని తెలిపారు. కేరళ అధికారి కృష్ణతేజను డిప్యుటేషన్‌పై తీసుకొచ్చామన్న పవన్, ఆయన సహకారంతోనే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నామని స్పష్టం చేశారు. నా పేషీలో ప్రజలకు మేలు చేద్దామన్న అధికారులు ఉండటం నా అదృష్టమని కొనియాడారు. ఎంపీ నిధుల ద్వారా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు పూర్తిచేస్తామని అన్నారు.

2014-19 పనులకు గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదన్న పవన్, గత ప్రభుత్వం పెండింగ్ నిధులు కూడా విడుదలకు కేబినెట్‌లో నిర్ణయించామని వెల్లడించారు. సర్పంచులకు ప్రథమ పౌరులు స్థానం ఇవ్వాలని, పంచాయతీలకు నిధులు ఎక్కువ కావాలని అన్నారు. స్వయం పోషక పంచాయతీలుగా ఎదగాలని తెలిపారు. 12 వేల 900 పంచాయతీల్లో నిధులను గత ప్రభుత్వం వాడేసుకుందని ఆరోపించారు. ఇతర అవసరాలకు రూ.8,629 కోట్లు మళ్లించేశారని, ఈ అంశాలను సీఎం, ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

పంచాయతీలకు మరో 750 కోట్లు: మరో నెల రోజుల్లో రూ.750 కోట్లు పంచాయతీల ఖాతాలకే రాబోతున్నాయని, ప్రధాని కూడా గ్రామీణాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా చేసేసిందని, సరిచేయడానికి చంద్రబాబు అనుభవం కీలకంగా మారిందని కొనియాడారు.



పంచాయతీల బలోపేతానికి చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నామని పవన్ అన్నారు. అసలు ఉద్యోగాల్లోనే లేరంటే, రద్దు అనే అంశం ఎక్కడుందని ప్రశ్నించారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామంలో తాగునీరు అందిస్తామన్న పవన్, చెరువుల్లో పూడికలు తీసి నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

**వైసీపీ మోసం..**

12వేల 900 గ్రామ పంచాయతీల్లో నిధులను గత ప్రభుత్వం వాడేసుకుందని..8629 కోట్ల రూపాయలు వారు ఇతర అవసరాలకు మళ్లించేశారని వివరించారు. ఈ అంశాలను సీఎం, ఆర్థిక శాఖ దృష్టికి తీసుకువెళతానన్నారు. మరో నెల రోజుల్లో 750 కోట్లు పంచాయతీల ఖాతాలకే రాబోతున్నాయని తెలిపారు. ప్రధాని కూడా గ్రామీణాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని.. గత ప్రభుత్వం ఏమాత్రం బాధ్యత లేకుండా ఇష్టారాజ్యంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. దీనిని సరి చేయడానికి సీఎం చంద్రబాబు అనుభవం ఇప్పుడు కీలకంగా మారిందన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేసేలా చంద్రబాబు నాయకత్వంలో తాము పని చేస్తున్నామని తెలిపారు. మరోసారి అధ్యయనం చేసిన తర్వాత సర్పంచుల డిమాండ్లపై ఒక స్పష్టత ఇస్తానన్నారు. గ్రామ సచివాలయాలు సమాంతర వ్యవస్థలుగా మారాయిని.. ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి.. వారిని ఏ విధంగా వినియోగించాలనేది ఆలోచన చేస్తామన్నారు. గ్రామ వాలంటీర్లను జగన్ ప్రభుత్వం మోసం చేసి పెట్టుకుందన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడా గ్రామ వాలంటీర్ల అంశమే లేదని స్పష్టం చేశారు. వారు అసలు ఉద్యోగాల్లోనే లేరంటే.. ఇక రద్దు అనే అంశం ఎక్కడ ఉంటుందన్నారు.

**యాభై ఏళ్ళలో..**

సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీలకు వేతనాలు పెంపుపై కూడా కసరత్తు చేస్తున్నామన్నారు. అయితే పంచాయతీలలో కూడా ఆదాయ వనరులు పెంచుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. వచ్చే యాభై ఏళ్ళలో కలప అవసరం చాలా ఉంటుందని తెలిపారు. అందువల్ల గ్రామాలలో వెదురుబొంగులను పెంచి.. బయో డీజిల్ తయారీకి సరఫరా చేసేలా చేయాలని సూచించారు. ప్రతి గ్రామం నుంచి కలపను పెంచేలా లక్ష్యాలను నిర్దేశిస్తే ఆదాయం వస్తుందని తెలిపారు. పంచాయతీల అభివృద్ది సభల్లో సర్పంచ్ లకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని చెబుతున్నారని..కొన్ని చోట్ల రాజకీయ కారణాలతో ఆపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. అధికారులే ప్రోటోకాల్ పాటించేలా సమన్వయం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చిన 35వేల కోట్లు గత ప్రభుత్వం వాడేసుకుందని.. నాయకులు, పాలకులు చేసిన తప్పులకు.. ఎకౌంట్ బులిటీ లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు. అసలు ఆ నిధులు ఎటు మళ్లించారో కూడా లెక్కలు తేలడం లేదన్నారు. ఈ అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఒక చర్చ జరిగేలా చూస్తామన్నారు.


**డీఎస్పీ స్థాయి అధికారిని..**

జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామంలో తాగు నీరు అందిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికీ 24గంటలూ నీరు రావాలనేది ప్రధాని ఆకాంక్ష, సంకల్పమన్నారు. వాటర్ పైప్ డిజైనింగ్ లో చాలా చోట్లా తప్పులు జరుగుతున్నాయని.. టెక్నాలజీ సాయంతో పర్మినెంట్ గా ఉండే విధంగా వాటర్ పైప్ లైన్ ఉండాలని అన్నారు. గ్రామాలలో చెరువుల్లో పూడికలు తీసి.. నీరు కలుషితం కాకుండా రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపు నీరు కూడా మంచినీరు మార్చుకనేలా నెల రోజుల్లోనే పనులు చేపడతామని తెలిపారు. మైనింగ్, ఇసుక రవాణా అంశాలలో ఆయా గ్రామాలకే సీనరేజ్ వచ్చేలా చూస్తామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పంచాయతీల అబివృద్దికి పని చేస్తున్నామన్నారు. వేడుకలకు మైనర్ పంచాయతీలకు 100 నుంచి పది వేలు, మేజర్ పంచాయతీలకు 250 నుంచి 25వేలు ఇచ్చేలా చేశామని..గ్రామాలలో ఎటువంటి అభివృద్ది జరిగినా.. సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తామన్నారు. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిదులకు సరైన ప్రాతనిధ్యం ఇవ్వాలన్నారు. పంచాయతీరాజ్ యాక్ట్ ను గతంలో నిర్వీర్యం చేసుకుంటూ వెళ్లారని..గ్రామాలలో జరిగే పనులన్నీ ప్రజలకు కూడా తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ ఆడిట్‌కు డీఎస్పీ స్థాయి అధికారిని నియమించామని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.

# వైసీపీ సంచలన నిర్ణయం... ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తూ వైసీపీ కీలక నిర్ణయం తీసుకుంది. . కృష్ణా-గుంటూరు, తూర్పుగోదావరి-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. దీనిపై మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ఏపీలో గుంటూరు-కృష్ణా, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఈ సందర్భంగా వైసీపీ కూడా ఎన్నికలకు సన్నద్ధం అవుతుండగా సడెన్‌గా రెండు జిల్లాల్లో ఎన్నికలను బైకాట్ చేస్తున్నట్లు వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని ప్రకటించడం సంచలనంగా మారింది .ఏపీలో అప్రజాస్వామిక పాలన నెలకొందని, కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయరాదని వైసీపీ నిర్ణయించుకుందని పేర్ని నాని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో శాంతియుత వాతావరణం లేదని, తమ నేతలను,కార్యకర్తలను అక్రమ కేసులతో వేధిస్తున్న పరిస్థితుల్లో బైకాట్ నిర్ణయం తీసుకున్నామని పేర్నినాని గురువారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఏపీలో అప్రజాస్వామిక పాలన కొనసాగుతుందని, ఉప ముఖ్యమంత్రి



పవన్‌కల్యాణ్ వాపోవడం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతుందని వ్యాఖ్యనించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో అత్యంత దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటుందని ఆరోపించారు. అప్రజాస్వామికంగా పోలీసులను అడ్డంగా పెట్టి వైసీపీ రాజకీయ నాయకులపై వేధింపులకు పాల్పడుతున్న దృష్ట్యా వైసీపీ ఎమ్మెల్సీ పోటీ నుంచి దూరంగా ఉంటున్నట్లు తెలిపారు.

## ఇవి అందరూ అంటున్న మాటలే

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించకూడదా? ప్రభుత్వ ఆస్తులను అమ్మేస్తుంటే ఎవరూ నిలదీయకూడదా? అంటూ ధ్వజమెత్తారు.

"విద్య వద్దు... మద్యం ముద్దు అని ఓ పిల్లవాడు పోస్టు పెట్టాడు. ఆ సోషల్ మీడియా యాక్టివిస్ట్ చెప్పిన మాటల్లో తప్పేముంది? నిజమే కదా... అమ్మ ఒడి ఇవ్వడంలేదు, విద్యా దీవెన ఇవ్వడంలేదు, వసతి దీవెన ఇవ్వడంలేదు. నాన్నకు ఫుల్లు... అమ్మకు నిల్లు అని ఆ పోస్టులో ఉంది... అందులో ఏం తప్పుంది? చంద్రబాబు గారి అభిమానుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆ పోస్టు ఉందని కేసు పెట్టారు.

మరో పోస్టును ఫార్వార్డ్ చేసినా కేసు పెట్టారు. జనసేన నేతలతో బలవంతంగా కాళ్లు పట్టించుకుంటున్న టీడీపీ నేతలు... అని ఆ పోస్టులో ఉంది. ఇలాంటివి అన్ని టీవీ చానళ్లలో కూడా వచ్చాయి. ఆ విధంగా వచ్చిన దాన్ని వీళ్లు ఫార్వార్డ్ చేశారంతే! పాపం... వాళ్ల మీద కూడా కేసు పెట్టేశారు.

మరో సోషల్ మీడియా యాక్టివిస్టు... చంద్రబాబు, పవన్ విజయవాడ వరదల పేరుతో రూ.534 కోట్ల ప్రజాధనం లూటీ చేశారని... కేవలం కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకే రూ.23 కోట్లు ఖర్చు అని ఆ వ్యక్తి పేర్కొన్నాడు. ఇవి అందరూ అంటున్న మాటలే. ఈ పోస్టు పెట్టినందుకు కూడా కేసు బుక్ చేశారు. తిరుమల ఆలయంలో చంద్రబాబు తలపై పట్టువస్త్రాలు పక్కకు ఒరిగితే.... లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు అసత్యప్రచారం వెంకటేశ్వరస్వామికి కూడా నచ్చలేదు... అందుకే పట్టువస్త్రాలు పక్కకి పడిపోయాయి అంటూ మరో సోషల్ మీడియా యాక్టివిస్టు పోస్టు చేశాడు... పాపం, అంతకంటే అతడేమీ అనలేదు... కానీ అతడిపైనా కేసు పెట్టేశారు. వారం రోజులుగా ఈ తంతు విచ్చలవిడిగా జరుగుతోంది. 101 మందిని బుక్ చేసేశారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసుల విషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఇష్టం వచ్చినట్టు ఇంటికొచ్చి అరెస్ట్ చేయకూడదు, ఇష్టంవచ్చినట్టు అరెస్ట్ చేసి తీసుకెళ్లకూడదు... ఇలా ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసులకు ఓ ప్రొసీజర్ ఉంది. 41ఏ కింద నోటీసులు ఇచ్చి విచారణ చేయాలి. విచారణ జరిపిన తర్వాత ఒకవేళ నిజంగా అరెస్ట్ చేయాల్సిన అవసరమే వస్తే... ముందు వారెంట్ జారీ చేయాలి, ఆ తర్వాత మేజిస్ట్రేట్ పర్మిషన్ తీసుకోవాలి... ఇవి నేను చెబుతున్నవి కాదు... ఇవి సుప్రీంకోర్టు ఆదేశాలు. కానీ ఎక్కడా ఆదేశాలు పాటిస్తున్న దాఖలాలు కనిపించడంలేదు. ప్రశ్నించే గొంతుకలు నొక్కేసే విధంగా అక్రమ కేసులు, అక్రమ నిర్బంధాలకు పాల్పడుతున్నారు" అంటూ జగన్ విమర్శనాస్త్రాలు సంధించారు.

**ఎలా మంత్రి అయ్యాడోనంటూ**
**పవన్‌కల్యాణ్‌పై వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు**

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై వైసీపీ అధ్యక్షుడు , మాజీ సీఎం వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు మంత్రిగా ఎలా అయ్యారోనని, ఇంతకు ఆయనకు తెలివి ఉందా లేదోనని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల సరస్వతి సిమెంట్ కంపెనీ భూముల పరిశీలించి చేసిన పవన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. సరస్వతి భూముల్లో ఎలాంటి ఆక్రమణలు లేవని స్వయాన తహసీల్దార్ ప్రకటించారని వెల్లడించారు. అధిక ధర చెల్లించి రైతుల వద్ద భూములను కొనుగోలు చేశానని వివరించారు. పర్యావరణశాఖకు మంత్రిగా ఉండి వాస్తవాలు తెలుసుకోకుండా భూముల లీజు గురించి తప్పుగా మాట్లాడడం దౌర్భగ్యకరమని ఎద్దేవా చేశారు. 2014లోనే కేంద్రం భూముల లీజును 50 ఏళ్లకు పెంచిందని గుర్తు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీకి నీళ్లు, కరెంట్ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. సరస్వతి భూములపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ఫెయిల్ అయితే సంబంధిత మంత్రిని ప్రశ్నించాల్సింది కాదని చంద్రబాబును ప్రశ్నించాలని పవన్‌కు సూచించారు. చంద్రబాబును ప్రశ్నించే ధైర్యం పవన్‌కు లేదని, సినిమా డైలాగ్‌లు కొట్టమంటే కొడుతారని విమర్శించారు. రాష్ట్రంలో చీకటి రోజులు నడుస్తున్నాయని, ప్రశ్నించే వాళ్లు లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఐదు నెలలకాలంలో అందరినీ మోసం చేస్తున్నారని , అన్ని వ్యవస్థలను నీరుగార్చారని మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చాక ఇంత దారుణమైన పరిస్థితులు ఎప్పుడు లేవని పేర్కొన్నారు. అనతికాలంలోనే జమిలి ఎన్నికలు వచ్చే అవకాశముందని, ఈ ప్రభుత్వం పడిపోవచ్చు. అధికారంలోకి వచ్చేది మేమే. అప్పుడు అందర్నీ బయటకు తీస్తాం. సప్తసముద్రాలైన దాటి పట్టుకొస్తామని వెల్లడించారు. పోలీసులు బాధితులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, బాధితుల ఉసురు మంచిది కాదు హితవు పలికారు.

## రాజధాని నిర్మాణానికి సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి

నిర్మాణాలకు కొంత మేర ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో స్వయంగా మంత్రి నారాయణ రంగంలోకి దిగారు. భూములు ఇవ్వకుండా భయంతో, అనుమానాలతో ఉన్న రైతుల ఇళ్లకు మంత్రి నారాయణ వెళ్లి అన్నదాతలను కలుస్తున్నారు. ల్యాండ్ పూలింగ్, రాజధాని నిర్మాణం ఆవశ్యకతను వివరిస్తున్నారు. ప్రస్తుతం విజయవాడలో ఉన్న రాజధాని రైతు అనుమోల్ గాంధీ నివాసానికి మంత్రి వెళ్లి కలిశారు. రాజధాని అమరావతి ప్రాముఖ్యత, రాజధాని నిర్మాణం ఆవశ్యకతపై వివరించి.. రాజధానికి ఇవ్వాల్సిన భూములు ఇవ్వాలని వినతి చేశారు.

ఇక ఇప్పటికే రాజధాని గ్రామాల్లో ఇప్పటి వరకు భూములు ఇవ్వని రైతుల ఇళ్లకు వెళ్లి పలువురిని స్వయంగా కలిసి... రాజధానికి భూములు ఇచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించాలని నారాయణ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నట్లుగా తెలుస్తోంది. గత పదేళ్ల పాటు భూములిచ్చేందుకు నిరాకరించిన రైతులు ఇప్పుడు కాస్త మెత్తబడుతున్నట్లు సమాచారం. మంత్రి నారాయణ స్వయంగా ఇంటికెళ్లి.. భూముల విషయంలో ఆయన అడిగిన తీరుకు కొంతమంది రైతులు మెత్తబడి భూములు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మంత్రి నారాయణ చేస్తున్న ఈ ప్రయత్నం పూర్తి స్థాయిలో సక్సెస్ అయితేనే రాజధాని నిర్మాణం వేగవంతం అవుతుంది. మరి మంత్రి నారాయణ చేస్తున్న ప్రయత్నం ఏ మేరకు సక్సెస్ అవుతుందో చూడాలి మరి.

## విశాఖ శారదా పీఠానికి వైసీపీ ప్రభుత్వం కేటాయించిన 15 ఎకరాలు స్వాధీనం



**అమరావతి:** విశాఖ శారదా పీఠానికి వైసీపీ ప్రభుత్వం కేటాయించిన 15 ఎకరాలను రెవిన్యూ శాఖ స్వాధీనం చేసుకుంది. భీమిలి మండలం కొత్తవలసకు సమీపంలో రిషికొండ వద్ద 15 ఎకరాలను ఎకరా లక్ష రూపాయలకు శారదా పీఠానికి జగన్ ప్రభుత్వం కట్టపెట్టిన సంగతి తెలిసిందే. ఎకరా 15 కోట్లు విలువ చేసే భూమిని లక్ష రూపాయలకు దారాదత్తం చేయడంపై కూటమి ప్రభుత్వం దర్యాప్తు చేసింది.

**అసహనం..**

దర్యాప్తు నివేదిక అందిన తర్వాత భూమిని స్వాధీనం చేసుకోవాలని రెవిన్యూ శాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 225 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని 15 లక్షలకు కట్టపెట్టడంపై ప్రభుత్వం అసహనం వ్యక్తం చేసింది. నిన్న భూమిని పంచనామా చేసి ఈరోజు స్వాధీనం చేసుకున్నట్లు రెవిన్యూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ సిసోడియాకి రెవిన్యూ అధికారులు సమాచారం పంపించారు.

**15 లక్షలకే..**

గత వైసీపీ ప్రభుత్వం విశాఖ పీఠాధిపతి స్వరూపానందకు విశాఖలో రూ. 225 కోట్లు విలువచేసే 15 ఎకరాలను కేవలం రూ. 15 లక్షలకు కట్టబెట్టింది. ఆ సమయంలో ధర నిర్ణయించాలని అప్పటి కలెక్టర్ ను జగన్ ప్రభుత్వం కోరగా.. రిజిస్ట్రేషన్ విలువ పరిగణలోకి తీసుకుని ఎకరాకు రూ. 1.8 కోట్లు ఇవ్వొచ్చని సిఫార్సు చేశారు. కానీ నాటి సీఎం జగన్ ఎకరాను కేవలం లక్ష రూపాయాలకే ఇచ్చేశారు. అంటే. 15 ఎకరాలను రూ. 15 లక్షలకే ఇచ్చేశారు. అప్పట్లో దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వినిపించాయి.

**భూములు స్వాధీనం..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శారదా పీఠానికి కేటాయించిన భూములపై విచారణ చేసింది. ఈ క్రమంలోనే నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేల్చింది. గత మంత్రివర్గ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఈ భూముల కేటాయింపులను రద్దు చేయాలని తీర్మానించగా.. రెవెన్యూ శాఖ అందుకు తగినట్టుగా చర్యలు తీసుకుంది. తాజాగా, విశాఖ శారదా పీఠానికి వైసీపీ ప్రభుత్వం కేటాయించిన 15 ఎకరాలను రెవిన్యూ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# కరోనా వ్యాక్సిన్ విషయమై శుభవార్త చెప్పిన భారత్ బయోటెక్

గత కొన్ని నెలలుగా ప్రపంచాన్ని వణికిస్తున్న ప్రాణాంతక కరోనా వైరస్ వ్యాక్సిన్ విషయమై ఫార్మా దిగ్గజ సంస్థ భారత్ బయోటెక్ గుడ్ న్యూస్ అందించింది. ఈ కంపెనీ రూపొందిస్తున్న కరోనా వ్యాక్సిన్ (అనీలజీలీతిని)ను అనుకున్న సమయానికంటే ముందుగానే అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. భారత వైద్య పరిశోధన మండలి (ఎఅఓఖీ)తో కలిసి భారత్ బయోటెక్ 'కొవాగ్జిన్' టీకాను అభివృద్ధి చేస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది మార్చి తర్వాతే ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందని కొన్ని రోజుల కిందట కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. కరోనా యోధులకే ముందుగా టీకా అందించనున్నట్లు పేర్కొంది. అయితే.. అంతకంటే ముందుగా ఫిబ్రవరిలోనే వ్యాక్సిన్ విడుదలయ్యే అవకాశం ఉందని ఐసీఎంఆర్ సీనియర్ శాస్త్రవేత్త రజనీకాంత్ గురువారం (నవంబర్ 5) అన్నారు. కొవిడ్-19 టాస్క్‌ఫోర్స్ సభ్యుడైన ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

కొవాగ్జిన్‌కు సంబంధించి ఇప్పటికే రెండు దశల ప్రయోగాలు విజయవంతంగా పూర్తయ్యాయి. మూడో దశ ప్రయోగాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటికి ఐసీఎంఆర్ అనుమతి లభించింది. దేశంలోని 13 నుంచి 14 రాష్ట్రాల్లో సుమారు 25 నుంచి 30 ప్రాంతాల్లో వ్యాక్సిన్ ప్రయోగాలు జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు భారత్ బయోటెక్




తెలిపింది. కొవాగ్జిన్ సమర్థంగా పనిచేస్తోందని, వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలోనే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని రజనీకాంత్ పేర్కొన్నారు. మొదటి, రెండో దశ ప్రయోగాల్లో, జంతువులపై జరిపిన ప్రయోగాల్లో వ్యాక్సిన్ సమర్థంగా పనిచేసిందని రజనీకాంత్ తెలిపారు.

అయితే.. మూడో దశ ఫలితాలు పూర్తి కాకుండా 100 శాతం కచ్చితంగా పనిచేస్తుందని చెప్పలేమన్నారు. వ్యాక్సిన్ అత్యవసర వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తోందని రజనీకాంత్ తెలిపారు. మూడో దశ ప్రయోగాలు కాకముందే టీకా అందజేస్తారా అనే ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ఆ అంశంపై ఐసీఎంఆర్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. వ్యాక్సిన్ అత్యవసర వినియోగం అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నామని ఇటీవల కేంద్ర ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్ కూడా తెలిపారు.

# ఆరోగ్యమైన దంతాలు కోసం పసుపుని వాడండి

అందంగా ఉండాలంటే ముఖం ఒక్కటే సౌందర్యంగా ఉంటే సరిపోదు. ముఖంతో పాటు అందమైన చిరునవ్వు కావాలి. అందమైన చిరునవ్వు కావాలంటే ఆరోగ్యవంతమైన పళ్ళు ఉండాలి. ఇక బలమైనా, ఆరోగ్యకరమైన పళ్ళకి కావాల్సిన కాల్షియం, మెగ్నీషియం, సెలీనియం, విటమిన్ సీ అన్నీ పసుపులో ఉన్నాయి. ఇందులో ఉండే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ. యాంటీ-బాక్టీరియల్ ప్రాపర్టీస్ ఓరల్ ప్రాబ్లంస్ నించి రిలీఫ్ ని ఇస్తాయి.

పసుపు తో డైరెక్ట్ గా అలాగే కానీ, లేదా ఇంకొన్ని పదార్థాలు కలిపి కానీ వాడచ్చు. నాలుగు టేబుల్ స్పూన్ల పసుపులో రెండు టీ స్పూన్ల బేకింగ్ సోడా, మూడు టేబుల్ స్పూన్ల కోకోనట్ ఆయిల్ కలపండి.

ఈ మిశ్రమం లో బ్రష్ ముంచి ఒకటి రెండు నిమిషాలు మృదువుగా బ్రష్ చేయండి. తరువాత కరిగించిన కొబ్బరి నూనె ని నోట్లో వేసుకుని ఒక నిమిషం పాటూ పుక్కిలించండి. ఇప్పుడు మౌత్ వాష్ చేసేసుకోండి. మొదటి వారం ఇలా చాలా సార్లు చేసి, తర్వాతా వారానికి ఒకటి, రెండు సార్లు చేయండి. అర గ్లాసు మంచి నీటిలో అర టీ స్పూన్



పసుపు వేసి కలపండి.

ఈ మిశ్రమం తో ఒక నిమిషం పాటూ పుక్కిలించి ఉమ్మేయండి. ఆ తరువాత మామూలు నీటితో మౌత్ వాష్ చేసుకోండి. ఇలా రోజూ చేయవచ్చు. పసుపు కొమ్ముని కొద్ది నిమిషాలు వేయించండి. ఇప్పుడు దాన్ని మెత్తగా పొడి చేయండి. అందులో నిమ్మ రసం, ఉప్పు కలపండి. ఈ పేస్ట్ ని పళ్ళ మీద అప్లై చేసి కొద్ది నిమిషాలు అలాగే వదిలేయండి. మౌత్ వాష్ చేసేయండి. వారంలో మూడు సార్లు ఇలా చేయండి.

# చుండ్రుతో ఇబ్బంది పడే ఆడవాళ్లకు

### -నిమ్మకాయను ఇలా ఉపయోగించి చుడండి.. !!

ఈ కాలంలో చాలామంది ఆడవాళ్లు ఎదుర్కునే ప్రధాన సమస్య చుండ్రు. ఈ చుండ్రుకు మీరు చికిత్స చేయకపోతే, ఇది మీ జుట్టును శాశ్వతంగా దెబ్బతీస్తుంది. జుట్టు రాలడానికి చుండ్రు కూడా ఒక కారణమని గుర్తుంచుకోండి. అంతేకాకుండా చుండ్రు ఎక్కువగా ఉంటే ముఖం మీద మొటిమలు వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి.



తలలో చుండ్రు కనక ఉన్నట్లయితే దురద, చికాకు పుడుతుంది. తలపై చుండ్రు తీవ్రమైన దురదతో ఉంటుంది. దురద మీ జుట్టు యొక్క మూలాలను దెబ్బతీస్తుంది. తద్వారా జుట్టు రాలడానికి దారితీస్తుంది. చుండ్రును నివారించడానికి ఈ రోజు మార్కెట్లో చాలా ఉత్పత్తులు ఉన్నాయి. అయితే బయట దొరికే ఉత్పత్తుల్లో రసాయనాలు వాడుతున్నారు ఉంటారు. వీటివలన సైడ్ ఎఫెక్ట్స్ వస్తూ ఉంటాయి. అందుకని చుండ్రు తగ్గడానికి ఇంటి నివారణగా నిమ్మకాయను ఉపయోగించవచ్చు.

చుండ్రుకు వ్యతిరేకంగా నిమ్మకాయ సమర్థవంతమైన నివారణ అని ఆయుర్వేదం చాలా కాలంగా చెప్పబడింది. నిమ్మకాయలో ఉన్న సిట్రిక్ యాసిడ్ జుట్టు మూలాల స్థాయి నుండి చుండ్రును నివారించడానికి సహాయపడుతుంది. మరోవైపు, నిమ్మకాయ యొక్క బలమైన యాంటీమైక్రోబయల్ లక్షణాలు మీ నెత్తిమీద సంభవించే ఫంగల్ చర్యను కూడా నివారిస్తాయి. చుండ్రును నియంత్రించడానికి మీరు వివిధ రకాల నిమ్మకాయలను ఉపయోగించవచ్చు.

చుండ్రును తొలగించడానికి నిమ్మకాయను ఎలా ఉపయోగించవచ్చో చూద్దాం. నిమ్మకాయతో గూస్బెర్రీని ఉపయోగించడం మీ సమస్యలకు గొప్ప పరిష్కారం. నిమ్మ, గూస్బెర్రీ యొక్క సిట్రస్ లక్షణాలు చనిపోయిన కణాల ఏర్పాటును తగ్గించటానికి సహాయపడతాయి.

అదనంగా, అవి మూలాలను పోషిస్తాయి. మీ నీరసమైన జుట్టుకు సహజమైన కాంతిని ఇస్తాయి. అలాగే నిమ్మకాయ, పెరుగు చుండ్రుతో కలిపి మీకు ఉత్తమమైన జుట్టును ఇవ్వవచ్చు.

ఈ సహజ ఎంజైములు, ఆమ్లాలు చుండ్రును తొలగించడానికి సహాయపడతాయి. మీ జుట్టు సమస్యలకు నిమ్మ, తేనె మిశ్రమం అంతిమ సమాధానం. తేనె యొక్క శోథ నిరోధక శక్తి, యాంటీమైక్రోబయల్ సమ్మేళనాలు చర్మం కింద శిలీంధ్ర కార్యకలాపాలను నిరోధిస్తాయి. ఒక టీస్పూన్ నిమ్మకాయ నీటిలో మూడు టేబుల్ స్పూన్ల తేనె కలపండి. వాటిని బాగా కలపండి. మీ నెత్తిపై 20 నిమిషాలు వర్తించండి. తరువాత తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. ఉత్తమ ఫలితాల కోసం, ఈ మిశ్రమాన్ని ప్రతి 3-4 రోజులకు ఒకసారి మీ జుట్టుకు వర్తించండి. జుట్టు ఆరోగ్యానికి గుడ్ల వాడకం చాలా కాలంగా ప్రాచుర్యం పొందింది. మీ నెత్తికి ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, గుడ్లు వేయడం వల్ల నెత్తికి మాత్రమే కాకుండా మొత్తం జుట్టుకు కూడా అద్భుతమైన మార్పులు వస్తాయి.

## జామపండును ఈ సమయంలో తింటే 100 రోగాలకు చెక్..!



జామపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. జామపండే కదా అని తేలికగా తీసిపారేసే వారు.. ఈ ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే రోజుకు ఒకటైనా తీసుకుంటారు. ఈ జామపండును ఉదయం తీసుకుంటే దాదాపు 100 అనారోగ్యాలకు చెక్ పెట్టొచ్చు. జామ పేదవాడి యాపిల్‌గా పేరుపొందింది. ఈ పండును ప్రతిరోజూ తీసుకోడం వల్ల థైరాయిడ్ నుంచి విముక్తి పొందవచ్చు. ఇందులో ముఖ్యంగా విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్-సి లోపం కారణంగా సంభవించే వ్యాధులను జామపండు నయం చేస్తుంది. జామను తింటే థైరాయిడ్ దరి చేరదు. జామలో చాలా శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతాయి. జామకాయ రోజూ ఒకటి తింటే చాలు చర్మం ముడతలు పడకుండా ఉంటుంది. 4. కంటి చూపును మెరుగుపరచడంలోనూ జామ పండు ఎంతో మేలు చేస్తుంది. అలాగే జామపండులో పీచు పదార్థాలు ఎక్కువ, పిండి పదార్థాలు తక్కువగా ఉంటాయి. ఇది ఒకటి తింటే చాలు కడుపు నిండుగా అనిపిస్తుంది. జామపండు చెడు కొవ్వును తగ్గించడంతో పాటు బరువును నియంత్రిస్తుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. జామపండులోని ఉండే మరో అద్భుతమైన గుణం ఏంటంటే. ఈ పండు కాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ పండు క్యాన్సర్ కణాల అభివృద్ధిని తగ్గించేందుకు గొప్ప ఔషధంగా పని చేస్తుంది. జామ పండులో ఉండే లైకోపీన్, క్వెర్సెటిన్, విటమిన్ సి, ఇతర పాలీఫెనాల్స్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ రాడికల్స్‌ను తగ్గిస్తాయి. అంతేకాకుండా కాన్సర్ కణాల పెరుగుదలను నివారించడంలో కూడా ఇది సాయపడుతుంది. జామ పండు ప్రోస్టేట్ కాన్సర్, రొమ్ము కాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. ఇందులోని పోషకాలు సంతాన సమస్యలను దూరం చేస్తాయి. ఇది సంతానోత్పత్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. పొటాషియం బీపీని కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ పండులో నీటి శాతం ఎక్కువగా వుంటుంది. ఇది మన చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా.. అనేక దంత సమస్యలను నివారిస్తుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

# తేనె ఇలా వాడితే ఆ సమస్యలు అన్ని దూరం

చలికాలం ప్రారంభం అయిపోయింది ఈ చలికాలంలో తేమఎక్కువగా ఉంటుంది అంతేకాకుండా రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా అయ్యి దగ్గు జలుబు గొంతు నొప్పి వంటి సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి ఈ సమస్య వచ్చినప్పుడు తేనె చాలా అద్భుతంగా పనిచేస్తుంది తేనె లో ఎన్నో పోషకాలు ఉన్నాయి తేనె వాడేటప్పుడు కల్తీ లేకుండా చూసుకోవాలి ఆర్గానిక్ తేనె అయితే చాలా మంచిది తేనెలో వుండే యాంటిబయాటిక్స్ దగ్గు జలుబును తగ్గించడంలో చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తాయి జలుబు దగ్గు ఉన్నప్పుడు ఒక స్పూన్ అల్లం రసం లో ఒక స్పూన్ తేనె కలిపి తీసుకుంటే దగ్గు జలుబు తగ్గడంమే కాకుండా గొంతు నొప్పి కూడా తగ్గిపోతుంది. ఒక స్పూన్ తేనెలో చిటికెడు



దాల్చిన చెక్క పొడి కలిపి తీసుకున్న మంచి ఫలితం కనబడుతుంది నిద్రలేమి సమస్యతో బాధపడేవారికి తేనె చాలా మంచి సహాయం చేస్తుందని చెప్పవచ్చు రాత్రి పడుకోవడానికి ముందు ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక స్పూన్ తేనె కలిపి తాగితే మంచి నిద్ర పడుతుంది బరువు తగ్గడానికి కూడా తేనె సహాయపడుతుంది అదే బరువు తగ్గడానికి అయితే ఉదయం సమయంలో గోరువెచ్చని నీటిలో తేనె కలుపుకొని తాగాలి ఏది ఏమైనా ఈ చలి కాలంలో మన ఆరోగ్యానికి తేనె చాలా బాగా సహాయపడుతుంది

# దేవుని కారుణ్యాన్ని పొందిన మోషే!!

దైవజనుడైన మోషే కారణజన్ముడు. కాని లోకపరంగా ఆలోచిస్తే ఒంటరితనానికి నిర్వచనంగా బతికాడు. తల్లి ఒడిలో వెచ్చగా గడపాల్సిన పసితనాన్ని నైలు నదిలో, ఒక జమ్ముపెట్టెలో ఒంటరిగా గడిపాడు. ఫరో కుమార్తె తీసుకెళ్లి రాజభవనంలో పెంచినా, అక్కడా తనవాళ్లెవరూ లేని ఒంటరితనమే నలభై ఏళ్ళ పాటు మోషేను వెంటాడింది. తన వాళ్ళనుకొని హెబ్రీయుల వద్దకు వెళ్తే వాళ్ళతణ్ణి ఈసడించి మరింత ఒంటరి వాణ్ణి చేశారు. ప్రాణభయంతో మిద్యాను అరణ్యానికి పారిపోయి, అక్కడ తనకు పిల్లనిచ్చిన మామతో మందలు మేపుతూ, తన జీవితానికంటూ ఒక గమ్యం, లక్ష్యం, అర్థం కనబడని పరిస్థితుల్లో మోషే మరో నలభై ఏళ్ళు గడిపాడు. అలా ఎనభై ఏళ్ళు నిండిన పండు వృద్ధుడై జీవితాంతంలో తానిక ప్రజలకు కాని, తన దేవునికి కాని చేయగలిగిందేమీ లేదనుకొని తీవ్ర నిస్పృహకు, తీరని ఒంటరి భావనకు లోనైన దశలో మోషే రాసిన 90వ కీర్తన, బైబిల్‌లోని 150 కీర్తనల్లోకెల్లా అత్యంత ప్రాచీనమైనది.



ఎంతో ప్రతిభ కలిగి, దేవునిలో అత్యున్నతంగా ఎదిగి కూడా, దేవుడు తన ద్వారా ఏం చెయ్యాలనుకొంటున్నాడో తెలియని పరిస్థితుల్లో, అదిక తన జీవిత చరమాంకమనుకొని 'మా ఆయుష్కాలం డెబ్భై సంవత్సరాలు, అధికబలముంటే ఎనభై సంవత్సరాలు' అని ఆ కీర్తనలో మోషే పాడుకున్నాడు (కీర్తన 90:10). అయితే దేవుడతని ఆలోచనలు తారుమారు చేస్తూ, హోరేబు కొండమీద ఒక మండే పొద ద్వారా ప్రత్యక్షమై 'ఇది నీ జీవితానికి అంతం కాదు, ఆరంభం' అన్నట్టుగా తన దర్శనాన్నిచ్చాడు. తన ప్రజల్ని దాస్య విముక్తులను చేసి, ఐగుప్తు నుండి వాగ్దాన దేశానికి నడిపించే అత్యంత ఆశీర్వాదకరమైన పరిచర్యను మోషేకు అప్పగించాడు. ఆ నలభై ఏళ్ల పరిచర్యతో మోషే జీవితానికి సాఫల్యత, సార్థకత లభించి, తాననుకున్నట్టుగా 80 ఏళ్లకు కాక, 120 ఏళ్లకు విజయవంతంగా జీవితాన్ని ముగించుకున్నాడు.

దేవునికున్న అత్యంత విశేషమైన లక్షణాల్లో ఒకటి 'ఆయన ఆశ్చర్యకరుడు' అన్నది (యెషయా 9:6). మానవాళిని, లోకాన్ని ఆశ్చర్యపర్చడంలో దేవుని మించిన వారు లేరు. కరోనావైరస్ లోకాంతానికి సూచన అంటూ హడావుడి చేస్తున్నారు. చర్చిల్లో, విశ్వాసుల్లో నాణ్యత, పరిపక్వత, నిబద్ధత తగ్గి, మాలిన్యం, రాజకీయాలు, ప్రచారాలు, ధనమోహం, వేషధారణ, ఆడంబరాలు, అహంకారం పెచ్చరిల్లి, దేవుని స్థానాన్ని అవి ఆక్రమించిన పరిస్థితుల్లో, కరోనావైరస్ ఒక ప్రమాద ఘంటిక!! కరోనావైరస్ ఈ అవలక్షణాలన్నింటినీ అంతం చెయ్యాలి, అంతం చేస్తోంది కూడా. పది నెలలుగా చర్చిలు నడవడం లేదు, మొన్నటిదాకా దేవుని స్థానాన్ని చర్చి తీసేసుకుంటే, కరోనావైరస్ విశ్వాసుల్ని ఇపుడు మళ్ళీ దేవుని పాదాల వద్దకు తెచ్చింది. మనిషి ఆలోచనల్ని తారుమారు చేసి, ఆయన తన పద్ధతిలో తన ప్రణాళికల్ని అమలు చేసి ఆశ్చర్యపరిచే దేవుడని మరోసారి రుజువైంది. తాను మహా అయితే 80 ఏళ్ళు బతుకుతానేమో అని మోషే అనుకుంటే, దేవుడతనికి 120 ఏళ్ళ ఆయుష్షునివ్వడమేకాక, జీవితంలోని అతని చివరి దశను అద్భుతమైన పరిచర్యతో నింపి దేవుడతణ్ణి ఆశ్చర్యపరిచాడు.

తననాశ్రయించిన ఎవరి జీవితాన్నైనా అనూహ్యమైన ఆశీర్వాదాలతో నింపి, అంతాన్ని ఆరంభంగా, ఆనంద సముద్రంగా మార్చగల సమర్థుడు దేవుడు. నెల్సన్ మండేలా 27 ఏళ్ళు దుర్భరమైన ఏకాంత కారాగారావాసాన్ని గడిపినా, అతని దీక్ష, దర్శనం మసకబారలేదు. మనసుని పిండి పిప్పి చేసే ఏకాంతంలోనూ దేవుడే తనతోపాటు ఉండి జైల్లో తాను బలహీనపడకుండా కాపాడాడని తనకు అత్యంత సన్నిహితుడైన మెథడిస్ట్ బిషప్ పుంవలానాకు జైలు నుండి రాసిన ఒక లేఖలో మండేలా పేర్కొన్నాడు. అయితే తన క్రైస్తవ సాక్ష్యాన్ని బహిరంగం చేసి ప్రజల్లో రాజకీయవిభేదాలకు కారణం కావడం కన్నా, ఆ విశ్వాసాన్ని తనకు, తన దేవునికి మధ్య గల అత్యంత అపురూపమైన బంధంగా దాచుకోవడమే తనకిష్టమని కూడా ఆయన ఆ లేఖలో పేర్కొన్నాడు. సంకుచితత్వానికి మారుపేరైన డాంబిక క్రైస్తవులకు ఈ మార్మికత అర్థం కాదు. దుర్భరమైన జైలుజీవితం నేపథ్యంలో కూడా దక్షిణాఫ్రికా అధ్యక్షుడుగా ఆయన అందించినసేవల్లో అణువణువునా క్రైస్తవ క్షమ, ప్రేమా సౌరభమే గుబాళిస్తుంది. తనను ఆశ్రయించిన వారికెవరికైనా జీవనసార్థకతను, సాఫల్యాన్నివ్వడానికి దేవుడు ఏ దశలోనైనా సిద్ధమే.

# చిత్తానుసారం ఫలం

కేతుమాల వర్షంలో సత్యకేతుడు, ధర్మకేతుడు, కామ్యకేతుడు అనే ముగ్గురు అన్నదమ్ములు ఉండేవారు. ముగ్గురూ తమ విద్యాభ్యాసం పూర్తికాగానే గురువుగారి ఆశీస్సులతో సాధనా మార్గంలో ప్రవేశించారు. ఇంటికి వెళ్లకుండా దగ్గరలో ఉన్న విపుల పర్వత శ్రేణిలోని సితోద సరస్సు ప్రాంతానికి చేరుకున్నారు. ఆ ప్రదేశంలో ఎత్తైన మహా వృక్షాలుండేవి. వాటిలో ఒక విశాలమైన వృక్షం ఈ అన్నదమ్ములు ముగ్గురికీ నివాసంగా కుదిరింది. ఆ చెట్టుకు మూడువైపులా మూడు గుహల వంటి తొర్రలలో వారు నివాసం ఏర్పరచుకున్నారు. సంవత్సర దీక్ష తీసుకుని శివుని గురించి తపస్సు చేయడం మొదలు పెట్టారు. అయితే వారి తపస్సు మొదలైన తొలి వారం నుంచి చెట్టుపైనున్న కొమ్మల నుంచి బంగారపు రాశులు తునకలు తునకలుగా వారి ముందు పడుతున్నాయి.

చెట్టు పైన ఉన్న భేరుండ పక్షులు సమీప వనాల నుంచి మిగుల ముగ్గిన సువర్ణవృక్ష ఫలాలను తెచ్చి తినే సమయంలో రాలుతున్నతునకలవి. సత్యకేతుడు ప్రతి రోజూ అలా పడిన బంగారాన్ని అంతటినీ పోగుచేసి, దూరంగా పారబోసి వచ్చేవాడు. అతనికి మనసులో ఎప్పుడూ శివుని దివ్య స్వరూపమే కనబడుతుండేది. ధర్మకేతుడు తనముందు పడిన బంగారాన్ని పోగుచేసి వారానికి ఒకసారి సమీపంలో ఉన్న గ్రామాలకు వెళ్లి ఆ గ్రామస్థులకు దానం చేసి వస్తుండేవాడు. వారి ఉద్ధరణకు తాను ఏదో చేయాలి అనుకునే వాడు. కామ్యకేతుడు తానున్న గుహను అలా పడిన తునకలతో నింపుతున్నాడు. రోజులు



నెలలవుతున్నాయి. వారి దీక్ష ఎంతో శ్రద్ధాసక్తులతో జరుగుతోంది.

ఈ మధ్యలో కామ్యకేతుణ్ని.. అక్కడ సంచరించే సిద్ధపురి దంపతుల విహారాలు కూడా ఆకట్టుకున్నాయి. సితోద సరస్సులో వారి జలక్రీడల సమయం, ఇతని స్నానసమయం ఒకటే. ఒకసారి సిద్ధపురి రాజకుమారిని చూశాడు. ఇక అతని సంకల్పంలో ప్రతి నిత్యం సిద్ధరాజకుమారి కూడా ఒక భాగం అయ్యింది. సంవత్సర దీక్ష ముగిసింది. ముగ్గురికీ శివ సాక్షాత్కారం అయ్యింది. సత్యకేతుడు తనకు మోక్షం తప్ప మరేమీ అక్కర్లేదన్నాడు. ధర్మకేతుడు.. ప్రజలను ధర్మ తత్పరులను చేసి, ధర్మస్థాపన చేసేందుకు తగిన శక్తిసామర్థ్యాలను కోరుకున్నాడు. కామ్యకేతుడు.. తాను కుబేరుడంత ధనవంతుడు అయ్యేలా, సిద్ధరాజకుమారి తనకు భార్య అయ్యేలా వరం అడిగాడు. శివుడు ముగ్గురినీ తథాస్తు అని ఆశీర్వదించాడు. అయితే.. "ముందు మీ గ్రామాలకు వెళ్లి పితృ ఋణం తీర్చుకోండి" అని సూచించాడు. శివుని ఆజ్ఞ మేరకు ముగ్గురూ తమ గ్రామానికి చేరుకునేసరికి వారి తండ్రి గతించాడు. తండ్రికి జరపవలసిన ఉత్తర క్రియలన్నీ నిర్వహించారు. తల్లిని చూసుకునే బాధ్యతను ధర్మకేతుడు తీసుకున్నాడు. కామ్యకేతుడు తాను తెచ్చిన బంగారాన్ని ఇంటికి చేర్చగానే అది అనంతంగా పెరగడం మొదలు పెట్టింది.

అతని ఐశ్వర్యం లోకోత్తరంగా ఉంది. సిద్ధచక్రవర్తికి కబురు పంపగానే కామ్యకేతుని గురించి అంతా తెలుసుకుని.. రాజు తన కుమార్తెను ఇచ్చి వివాహం జరిపించాడు. సత్యకేతుడు తనువు చాలించి శివసాయుజ్యం పొందాడు. అతను తనువును విడిచిన ప్రదేశంలో ఒక దివ్య వటవృక్షం ఆవిర్భవించింది. కష్టాలతో బాధపడేవారు ఆ చెట్టు కిందకు చేరి ప్రార్థన చేస్తే వారి కష్టాలు తీరుతుండేవి. ధర్మ కేతువు తన ప్రాంతానికి రాజై ప్రజలనందరినీ ధర్మవర్తనులుగా తీర్చి దిద్దాడు. చిత్తానుసారం ఫలం.. అంటే, భగవంతుని ఎవరు ఏ బుద్ధితో కొలిస్తే అదే విధమైన ఫలితం లభిస్తుందని చెప్పే కథ ఇది.




# ఎస్‌బిఐ ఫలితాలు ఆకర్షణీయం

దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28 శాతం వృద్ధితో రూ.18,331 కోట్ల నికర లాభాలు సాధించింది. రూ.15,500 కోట్ల లాభాలు ప్రకటించే అవకాశం ఉందని వచ్చిన అంచనాలకు.. మించి మెరుగైన ఫలితాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.14,330 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా.. క్రితం క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 5 శాతం పెరిగి రూ.41,620 కోట్లకు చేరింది. 2023-24 ఇదే క్యూ2లో రూ.39,500 కోట్ల ఎన్ఐఐ ప్రకటించింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎస్‌బిఐ స్థూల రుణాలు 15 శాతం పెరిగి రూ.39.2 లక్షల కోట్లకు చేరాయి. డిపాజిట్లు 9 శాతం వృద్ధితో రూ.51.17 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. క్రితం క్యూ2లో వ్యక్తిగత రుణాలు 13.66 శాతం పెరిగి రూ.7,64,141 కోట్లుగా నమోదయ్యాయి. కరెంట్ ఎకౌంట్, సేవింగ్ ఎకౌంట్ డిపాజిట్లు 4.24 శాతం వృద్ధితో రూ.19,65,899 కోట్లుగా ఉన్నాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.13 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే త్రైమాసికం ముగింపు నాటికి 2.55 శాతం ఎన్‌పిఎలు నమోదయ్యాయి. ఇదే సమయంలో 0.57 శాతంగా ఉన్న నికర నిరర్థక ఆస్తులు 0.53 శాతానికి తగ్గాయి. పారు బకాయిల కోసం రూ.4,506 కోట్ల కేటాయింపులు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రుణాల్లో 14-16 శాతం వృద్ధి ఉండొచ్చని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. అయితే డిపాజిట్లలో మాత్రం 10-11 శాతం పెరుగుదల ఉండొచ్చని.. ఇంతక్రితం ఈ అంచనా 12-13 శాతంగా ఉందన్నారు. కార్పొరేట్ల రుణాల్లో తగ్గుదల ఉండొచ్చని శెట్టి ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌సెక్యూర్డ్ రుణాల్లోనూ మందగింపు చోటు చేసుకోవచ్చన్నారు.

# ఎల్‌ఐసికి రూ.7621 లాభాలు

దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.7,621 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.7,925 కోట్ల లాభాలు నమోదు చేసింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ2 లాభాల్లో 4 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. ఇదే సమయంలో నికర ప్రీమియం ఆదాయం మాత్రం 11 శాతం పెరిగి రూ.1.19 లక్షల కోట్లకు ఎగిసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1.07 లక్షల కోట్ల ప్రీమియం ఆదాయం చోటు చేసుకుంది.గడిచిన క్యూ2లో పెట్టుబడులపై ఆదాయం 16 శాతం పెరిగి రూ.1.08 లక్షల కోట్లుగా ఉంది. ఇది గతేడాది క్యూ2లో రూ.93,942 కోట్లుగా నమోదయ్యింది. క్రితం సెప్టెంబర్ త్రైమాసికంలో సంస్థ తొలి ఏడాది ప్రీమియం ఆదాయం 12 శాతం పెరిగి రూ.11,201 కోట్లకు చేరగా.. గతేడాది ఇదే కాలంలో రూ.9,988 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో మొత్తంగా




91.70 లక్షల వ్యక్తిగత పాలసీలను విక్రయించింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి ఎల్‌ఐసి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఎయుఎం) ఆస్తులు 17 శాతం వృద్ధితో రూ.55.39 లక్షల కోట్లకు చేరింది.

# పదేళ్లలో రూ.1000 లక్షల కోట్లకు ఎన్‌ఎస్ఈ కంపెనీల విలువ

భారత ఆర్థిక వ్యవస్థ జోరుతో వచ్చే 10 ఏళ్లలో ఎన్‌ఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ ప్రస్తుతమున్న 5.5 ట్రిలియన్ డాలర్ల (దాదాపు రూ.460 లక్షల కోట్ల) నుంచి 12-13 ట్రిలియన్ డాలర్ల (రూ.1000- 1100 లక్షల కోట్ల)కు చేరుతుందని ఎన్‌ఎస్ఈ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీరామ్ కృష్ణన్ శ్రీరామ్ తెలిపారు. 5.5 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువను చేరుకునేందుకు, ఎన్‌ఎస్ఈకి 30 ఏళ్ల సమయం పట్టింది. ప్రస్తుతం ఎన్‌ఎస్ఈలో 3,100 నమోదిత సంస్థలు ఉన్నాయి. మరో 3000 సంస్థలను జతచేసుకుంటే మొత్తం మార్కెట్ విలువను




12- 13 ట్రిలియన్ డాలర్లను చేరుకోవచ్చని కృష్ణన్ వివరించారు. 'ఇంకా నమోదుకాని యూనికార్న్ సంస్థలు 100కి పైగానే ఉంటాయి. ఇవి ఎక్స్ఛేంజీల్లో నమోదైతే, ఆ మేరకు మార్కెట్ విలువ పెరుగుతుంద'ని ఆయన తెలిపారు. ఎన్‌ఎస్ఈ పబ్లిక్ ఇష్యూపై స్పందిస్తూ ఇప్పటివరకు సెబీ నుంచి తమకు అనుమతులు రాలేదని వెల్లడించారు. కమొడిటీ విభాగంలో కొత్త కాంట్రాక్టులు: కమొడిటీస్ విభాగాన్ని బలోపేతం చేసుకునేందుకు, కొన్ని నెలల్లో ఈ విభాగంలో మరిన్ని కాంట్రాక్టులు తీసుకొచ్చే యోచనలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్‌ఎస్ఈ) ఉంది. వ్యవసాయేతర (నాన్ అగ్రి) కమొడిటీల్లో కొత్త కాంట్రాక్టులు తేవడంపై దృష్టి పెడుతున్నామని శ్రీరామ్ కృష్ణన్ తెలిపారు. సెబీ ఆమోదించిన వివిధ కమొడిటీల నుంచి, వీటిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. నగదు రూపేణా సెటిల్ చేసే కాంట్రాక్టులు తీసుకు రావాలనే అభిప్రాయం విదేశీ పోర్ట్‌పోలియో మదుపర్ల నుంచి వచ్చినట్లు వెల్లడించారు. ముడి చమురు, సహజ వాయువు లాంటి కీలక ఉత్పత్తుల విషయంలో ఎన్‌ఎస్ఈ కమొడిటీస్ ప్లాట్‌ఫామ్ బలమైన ముద్ర వేయగలదని భావిస్తున్నట్లు కృష్ణన్ చెప్పారు.

# అమెరికాలో వడ్డీరేట్ల కోత భారతీయ మార్కెట్లపై ఎలాంటి ప్రభావం

అమెరికా ఫెడరల్ రిజర్వ్ గురువారం వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించింది. 2024లో వడ్డీ రేట్లు తగ్గించడం ఇది రెండోసారి. ద్రవ్యోల్బణం ఇప్పుడు నియంత్రణలోకి వస్తుందని ఫెడ్ అభిప్రాయపడింది.డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికై 48 గంటలు కూడా గడవని తరుణంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. యుఎస్ సెంట్రల్ బ్యాంక్ ఎకనామిక్ డేటాపై నిఘా ఉంచుతుందని యుఎస్ ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ చెప్పారు. డిసెంబర్‌లో జరిగే తదుపరి సమావేశంలో, 2024లో వడ్డీ రేట్లలో తుది కోత పెట్టాలా వద్దా అని ఫెడ్ నిర్ణయిస్తుంది. అమెరికాలో వడ్డీ రేట్ల తగ్గింపు భారత్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందా.. వడ్డీ



రేట్ల తగ్గింపు అమెరికా, ఇతర దేశాల వడ్డీ రేట్ల మధ్య వ్యత్యాసాన్ని పెంచవచ్చు. దీని కారణంగా.. కరెన్సీ క్యారీ ట్రేడ్ పరంగా భారతదేశం వంటి దేశాలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చు.

యూఎస్ వడ్డీ రేట్లు తక్కువగా ఉంటే, మధ్యవర్తిత్వానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఇతర దేశాలలో కూడా వడ్డీ రేట్ల తగ్గింపు దశ ప్రారంభమయ్యే వరకు ఇది కొనసాగుతుంది. వడ్డీరేట్లను తగ్గించాలన్న ఫెడ్ సంకేతం అమెరికాలో వృద్ధికి ఊతం ఇస్తుంది. ప్రపంచ వృద్ధికి ఇది శుభవార్త కావచ్చు. యూఎస్ డెట్ మార్కెట్లలో తక్కువ రాబడులు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ స్టాక్‌లలో అస్థిరతకు దారితీయవచ్చు. దీంతో విదేశీ ఇన్వెస్టర్లలో ఉత్సాహం పెరిగే అవకాశం ఉంది. ఇది నిధుల ప్రవాహం కారణంగా కరెన్సీ మార్కెట్లపై కూడా ప్రభావం చూపవచ్చు. ఆర్‌బీఐ చివరిసారిగా మే 2020లో రెపో రేటును 40 బేసిస్ పాయింట్లు తగ్గించి 4%కి కుదించింది. అప్పుడు కరోనా మహమ్మారి కారణంగా డిమాండ్ తగ్గింది. ఉత్పత్తి కోతలు, ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది. అనియంత్రిత ద్రవ్యోల్బణాన్ని అధిగమించేందుకు ఆర్‌బీఐ రెపో రేటును 2.5 శాతం పెంచి 6.5 శాతానికి చేర్చింది. ద్రవ్యోల్బణం రేటును 4% వద్ద ఉంచాలని సెంట్రల్ బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం 2% పైకి లేదా క్రిందికి వెళ్ళే స్వేచ్ఛను కలిగి ఉంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) తదుపరి సమావేశం డిసెంబర్ 4-6 తేదీల్లో జరగనుంది.

# జీవితకాల కనిష్ఠానికి పడిపోయిన రూపాయి విలువ

అమెరికా డాలర్ మారకంలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ జీవితకాల కనిష్ఠ స్థాయికి దిగజారింది. దేశీయ మార్కెట్లలోకి విదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహం తగ్గిపోవడం, మరోవైపు మార్కెట్లు స్తబ్దుగా ఉండడం రూపీ విలువపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇవాళ ప్రారంభ ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 5 పైసలు మేర క్షీణించింది. దీంతో జీవితకాల కనిష్ఠ స్థాయి 84.37కి పతనమైంది. ఫారెక్స్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి ఈ రోజు లాభంతో



84.32 వద్ద ప్రారంభమైంది. అయితే ఆ తర్వాత 5 పైసలు పడిపోయి ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. కాగా గత ట్రేడింగ్ సెషన్ గురువారం అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి 1 పైసా మేర క్షీణించిన విషయం తెలిసిందే.వడ్డీరేట్లను తగ్గిస్తూ ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ తీసుకున్న నిర్ణయంతో గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో పరిస్థితులు మారాయని ఫారెక్స్ ట్రేడర్స్ చెబుతున్నారు. మరోవైపు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా గెలవడంతో పన్నులు, వాణిజ్య విధానాలు గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లను ప్రభావితం చేస్తాయేమోననే ఆందోళనలు నెలకొన్నాయని, అందుకే రూపాయి ఒడిదొడుకులకు లోనవుతోందని, తిరిగి పతన బాట పట్టిందని నిపుణులు చెబుతున్నారు.

యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఇటీవల ద్రవ్య విధాన ప్రకటనలో బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 0.25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 4.5 శాతానికి పడిపోయింది. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయంపై మార్కెట్ దృష్టి ఉంటుందని సీఆర్ ఫారెక్స్ అడ్వైజర్స్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ పబరి అన్నారు. ద్రవ్యోల్బణం, ఉపాధిలో సమతుల్య నష్టాలను గుర్తించి యూఎస్ ఫెడ్ తటస్థ నుంచి వడ్డీ రేటును తగ్గించిందని, ఆర్బీఐ నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలన్నారు.

# టాటా మోటర్స్‌కు అమ్మకాల సెగ..




దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టాటా మోటర్స్ లాభాలకు బ్రేకపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,450 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది.క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.3,832 కోట్ల లాభంతో పోలిస్తే 9.9 శాతం పడిపోయింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.1,04,444 కోట్ల నుంచి రూ.1,00,534 కోట్లకు పడిపోయినట్లు వెల్లడించింది. అమ్మకాలు తగ్గుముఖం పట్టడం వల్లనే లాభాల్లో క్షీణత కనబరిచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. నిర్వహణ ఖర్చులు రూ.1,00,649 కోట్ల నుంచి రూ.97,330 కోట్లకు తగ్గాయి. జేఎల్ఆర్ ఆదాయం 5.6 శాతం తగ్గి 6.5 బిలియన్ పౌండ్లకు పడిపోయింది. గత త్రైమాసికంలో సంస్థ ప్యాసింజర్ వాహన విక్రయాలు 6.1 శాతం తగ్గి 1,30,500కు పడిపోయాయి. కమర్షియల్ వాహన అమ్మకాలు కూడా ఏడాది ప్రాతిపదికన 19.6 శాతం తగ్గి 79,800కి తగ్గాయి. ఐటీ సేవల సంస్థ విప్రోలో 1.6 శాతం వాటాను కొనుగోలు చేసింది ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ప్రేమ్‌జీ. పూర్తిగా బ్లాక్‌డీల్‌లో జరిగిన ఈ ఒప్పందం విలువ రూ.4,757 కోట్లు. షేరుకు రూ.560 చొప్పున 8,49,54,128 షేర్లను బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసింది. దీంతో విప్రోలో అజీం ప్రేమ్‌జీకి చెందిన ప్రేమ్‌జీ ట్రేడర్ 4.49 కోట్ల షేర్లను కొనుగోలు చేసినట్లు అయింది.

# హైదరాబాద్‌లో పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో

హైదరాబాద్ మరోసారి పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోకు వేదికవుతోంది. ఈ నెల 27 నుంచి 29 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ కాంప్లెక్స్‌లో 'పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో- 2024' జరగనుంది. హైదరాబాద్‌లో ఈ ఎగ్జిబిషన్ జరగడం వరుసగా ఇది 16వసారి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పోలో దేశ, విదేశాలకు చెందిన పౌల్ట్రీ పరిశ్రమ కంపెనీలు 400కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేయబోతున్నాయి. దీనికి తోడు 35కుపైగా దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరవుతారని, ఏటా ఈ ఎక్స్‌పోను నిర్వహించే ఇండియన్ పౌల్ట్రీ ఎక్విపమెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ) జాతీయ అధ్యక్షుడు ఉదయ సింగ్ బయాస్ విలేకరులతో చెప్పారు. ఎక్స్‌పో ప్రారంభానికి ముందు రోజు 26న నాలెడ్జ్ డే పేరుతో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కొత్తగా పౌల్ట్రీ పరిశ్రమలోకి ప్రవేశించాలనుకునే ఔత్సాహికులకు పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో చక్కటి వేదిక అన్నారు.

మన దేశ జనాభా ఎదుర్కొంటున్న పోషకాహారలేమి సమస్యను అధిగమించేందుకు చౌక గా లభించే కోడి గుడ్లు చక్కటి ప్రత్యామ్నాయమని విలేకరుల సమావేశంలో పాల్గొన్న వెంకటేశ్వర హేచరీస్ ఉన్నతాధికారి కేజీ ఆనంద్ అన్నారు.



# ఎరువుల నిర్వహణలో కేంద్రం వైఫల్యం



న్యూఢిల్లీ: ఎరువుల నిర్వహణలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ఏఐకేఎస్ ఖండించింది. ఎరువుల కొరత, సంక్షోభాన్ని ఆపాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్ర వారం ఏఐకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ దావలే, విజూ కష్ణన్ ఓ ప్రకటన విడుదల చేశారు. రబీ పంటల విత్తనం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు దేశంలోని అనేక ప్రాంతాల్లో తగినంత డి-అమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ), ఇతర ఎరువులు అందుబాటులో లేకపోవడంపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏఐకేఎస్ తన తీవ్ర నిరసనను వ్యక్తం చేసిందని పేర్కొన్నారు. ముఖ్యమైన ఎరువులు -డీఏపీ అవసరమైనప్పుడు పొందడానికి రైతులు పరుగెత్తుతున్నారని తెలిపారు. డీఏపీ పంపిణీ శాంతి భద్రతల సమన్యగా మారి హర్యానాలోని చాలా చోట్ల పోలీస్ స్టేషన్‌ల నుంచి విక్రయిస్తున్నారంటే ఎరు వులకు ఏ మేరకు సంక్షోభం ఏర్పడిందో ఊహించు కోవచ్చని తెలిపారు. చాలా చోట్ల మహిళలు, పిల్లలతో సహా రైతులు పెద్ద ఎత్తున క్యూలో నిలబడటం, గంటల తరువాత కూడా చాలా మంది ఖాళీ చేతులతో తిరిగి వెళ్తున్నారని పేర్కొన్నారు. రబీ సీజన్‌కు ప్రణాళిక చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, 2023లో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 34.5 లక్షల టన్నులు దిగుమతి కాగా, ఈ ఏడాది అదే కాలంలో 19.7 లక్షల టన్నులు మాత్రమే దిగుమతి అయ్యిందని తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి కూడా పడిపోయిందని, 2024 అక్టోబర్ 1న సిఫారసు చేసిన 27-30 లక్షల టన్నులకు గాను కేవలం 15-16 లక్షల టన్నులు స్టాక్‌లో ఉన్నాయని, ఇది అక్టోబరు మధ్య నుండి డిసెంబర్ మధ్యకాలంలో సుమారు 60 లక్షల టన్నుల డిమాండ్‌ను అంచనా వేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన డీఏపీ ఎంఆర్‌పి కంటే దాదాపు రూ.300-రూ.400 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని, అంటే 50 కిలోల బ్యాగ్‌కు రూ.1,350 అవుతోందని తెలిపారు.

## ఆమ్‌స్టర్‌డామ్‌లో 'యూదు వ్యతిరేక' అల్లర్లు

ఆమ్‌స్టర్‌డామ్ : గాజాలో ఇజ్రాయిల్ దాష్టీకాల నేపథ్యంలో నెదర్లాండ్స్ రాజధాని ఆమ్‌స్టర్‌డామ్‌లో గురువారం రాత్రి ఒక ఫుట్‌బాల్ మ్యాచ్ తరువాత 'యూదు వ్యతిరేక' అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లను నెదర్లాండ్, ఇజ్రాయిల్ ప్రభుత్వాలు ఖండిం చాయి. అల్లర్లకు పాల్పడిన 57 మందిని అరెస్టు చేసినట్లు నెదర్లాండ్స్ పోలీసులు తెలిపారు. గురువారం రాత్రి యూరప్ లీగ్‌లో భాగంగా ఇజ్రాయిల్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టు మక్కాబి టెల్-అవీవ్, స్థానిక జట్టు అజాక్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అజాక్స్ 5-0తో విజయం సాధించింది. మ్యాచ్ తరువాత ఫుట్‌బాబ్ స్టేడియం నుంచి బయటకు వస్తున్న మక్కాబి అభిమానులపై ఒక్కసారిగా కొందరు వ్యక్తులు మెరుపుదాడికి పాల్పడ్డారు. తరువాత ఈ దాడులు నగరంలోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించాయి. దాడులను ఖండిస్తున్నామని, విచారణ చేస్తామని నెదర్లాండ్స్ ప్రధానమంత్రి డిక్ షూఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## కెనడాలో ఖలిస్థానీ మద్దతుదారులున్నారు

టొరంటో : కెనడా-భారత్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్న పరిస్థితుల్లో.. వివాదానికి కారణమైన ఖలిస్థానీల గురించి కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కీలక ప్రకటన చేశారు. ఖలిస్థానీ మద్దతుదారులు కెనడాలో ఉన్నారని అంగీకరించారు. ఒట్టవాలోని పార్లమెంట్ హిల్‌లో ఇండో కెనడియన్లతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న ఆయన తమ ప్రభుత్వం ఖలిస్థానీ అతివాదులకు స్వర్గధామంగా ఉందని భారత్ చేసిన ఆరోపణలను పరోక్షంగా అంగీకరిస్తూ కెనడాలో ఖలిస్థానీ మద్దతుదారులు ఉన్నమాట వాస్తవమేనని చెప్పారు.

ఇటీవల ట్రూడో చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలు కారణంగానే ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. కాగా, ఖలిస్థానీల పట్ల ట్రూడో వైఖరి వారిలో సాధికారిత కల్పిస్తూ, ఆధునిక సిక్కుల్లో భయం పుట్టిస్తున్నదని రెండు రోజుల క్రితం సిక్కు, మాజీ మంత్రి ఉజ్జల్ దోసంజ్ విమర్శించిన సంగతి విదితమే.

# అలీగఢ్ వర్సిటీకి మైనారిటీ హెూదా?



న్యూఢిల్లీ: అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం(ఏఎంయూ) మైనార్టీ హెూదా అంశంపై సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. ఏఎంయూను మైనార్టీ విద్యాసంస్థగా పరిగణించలేమంటూ 1967లో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును శుక్రవారం ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తోసిపుచ్చింది. అయితే, ఈ విద్యాసంస్థకు మైనార్టీ హెూదా అర్హత ఉందా? లేదా? అనే అంశాన్ని ముగ్గురు సభ్యుల కొత్త ధర్మాసనం నిర్ణయిస్తుందని వెల్లడించింది. ఈ మేరకు 4-3తో భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిన్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం మెజార్టీ తీర్పు వెలువరించింది. ''శాసనం ద్వారా ఏదైనా విద్యాసంస్థ చట్టపరమైన రూపం సంతరించుకుంటే దాన్ని మైనార్టీ విద్యాసంస్థగా గుర్తించబోమంటూ అజీజ్ బాషా (1967 తీర్పు) కేసులో వ్యక్తమైన అభిప్రాయాన్ని తోసిపుచ్చుతున్నాం'' అని జస్టిన్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రల తరఫున 118 పేజీల తీర్పును రాసిన సీజేఐ జస్టిన్ డి.వై.చంద్రచూడ్ పేర్కొన్నారు. చట్టం ద్వారా ఏర్పడినంత మాత్రాన విద్యాసంస్థ మైనారిటీ హెూదా కోల్పోదని అన్నారు. విశ్వవిద్యాలయాన్ని ఎవరు స్థాపించారు.. దాని వెనక ఎవరి ఆలోచనలు ఉన్నాయన్న అంశాన్ని న్యాయస్థానం పరిశీలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మైనారిటీ సమూహమే స్థాపించిందని తేలితే.. రాజ్యాంగంలోని అధికరణం 30 ప్రకారం మైనారిటీ హెూదా హక్కును కోరవచ్చని.. ఆ విషయాన్ని తేల్చడానికి తాము త్రిసభ్య ధర్మాసనానికి ఈ అంశాన్ని అప్పగిస్తున్నామని తెలిపారు. ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్రలు మాత్రం మెజారిటీ తీర్పుతో విభేదించారు. మెజారిటీ తీర్పు ప్రతి ఆఖరి క్షణంలో అందడంపై జస్టిస్ దీపాంకర్ దత్తా అసంతృప్తి వ్యక్తంచేశారు.

## వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా సూసీ వైల్స్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ గురువారం తన మొదటి నియామకం చేపట్టారు. గత మూడేళ్లుగా తనకు ముఖ్యమైన సలహాదారుగా ఉన్న సూసీ వైల్స్‌ను వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించారు.బహుశా వైట్ హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా విధులు నిర్వహించిన మొదటి మహిళ అమే కావచ్చు. అధ్యక్షుని రోజువారీ కార్యక్రమ షెడ్యూలు రూపొందించడం, అమెరికన్ కాంగ్రెస్ సభ్యులతో సంబంధాలు కలిగి ఉండడం వంటి పనులను ఆమె నిర్వహిస్తారు. "సూసీ తెలివైన, వినూత్న ఆలోచనలు కలిగిన వ్యక్తి అని ట్రంప్ ప్రశంసించారు. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చేందుకు సూసీ అవిశ్రాంతంగా కృషి చేస్తూనే ఉంటారు. అమెరికా చరిత్రలో మొట్టమొదటి మహిళా చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా సూసీని నియమించడం గొప్ప గౌరవం. దేశం గర్వపడేలా ఆమె పని చేస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు" అని ట్రంప్ ఒక ప్రకటనలో తెలిపారు. 2016, 2020 ఎన్నికల్లో ట్రంప్ ప్రచార బాధ్యతలను ఆమె విజయవంతంగా నిర్వర్తించారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ మళ్లీ విజయం సాధించడంలో ముఖ్య భూమిక పోషించారు. నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న, ఫ్లోరిడాకు చెందిన రాజకీయ నేత సూసీ వైల్స్ ఎక్కువగాతెర వెనుక వుండేందుకే ఇష్టపడతారు.

## దివ్యాంగుల కోసం ఆ ప్రమాణాలు పాటించాల్సిందే

న్యూఢిల్లీ: దివ్యాంగులు బహిరంగ ప్రదేశాలను తేలిగ్గా వినియోగించుకునేలా ఇప్పటికే రూపొందించిన 'తప్పనిసరిగా పాటించాల్సిన ప్రమాణాలను' మూడు నెలల్లో అమలు చేయాలని సుప్రీంకోర్టు శుక్రవారం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2017 డిసెంబరు 15న నాటి కోర్టు తీర్పు అమలులో ఆశించిన పురోగతి లేకపోవడంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ద్విముఖ వ్యూహాన్ని ప్రత్యేకంగా నొక్కి చెప్పింది. ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడం, కొత్తగా చేపట్టే నిర్మాణాలు దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సూచించింది. దివ్యాంగుల హక్కుల(ఆర్పీడబ్ల్యూడీ) చట్టంలోని ఓ నిబంధన అమలు క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొంది. ఇప్పటికే ఉన్న విస్తృత మార్గదర్శకాలకు భిన్నంగా చట్టబద్ధంగా అమలు చేయగల నిర్దిష్ట ప్రమాణాలు రూపొందించాలని ఆదేశించింది. ఈ ప్రమాణాల అభివృద్ధికి హైదరాబాద్ న్యాయ విశ్వవిద్యాలయం నల్సార్‌లోని సెంటర్ ఫర్ డిసేబిలిటీ స్టడీస్ సహకరిస్తుందని పేర్కొంది. రాజీవ్ రతూడి దాఖలు చేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని 2025 మార్చి 7కు వాయిదా వేస్తూ తమ ఆదేశాల అమలుపై నివేదిక సమర్పించాలని కేంద్రానికి సుప్రీంకోర్టు సూచించింది.

# మణిపూర్‌లో మళ్లీ మంటలు

ఇంఫాల్ : బిజెపి పాలనలో మణిపూర్ జాతి ఘర్షణలతో రావణకాష్టంలా రగులుతోంది. అక్కడి పరిస్థితి నానాటికీ దిగజారుతోంది. అస్సాంను ఆనుకుని వున్న సరిహద్దు జిల్లా జిరిబామ్‌లోని హమార్ గ్రామంపై సాయుధ మూకలు దాడి చేసి ఓ 31 ఏళ్ల కుకీ మహిళపై కాల్పులు జరిపి, ఆ తర్వాత సజీవ దహనం చేసిన కిరాతక ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. కుకీలు నివసించే ఈ గ్రామంపై కొందరు సాయుధ దుండగులు గురువారం రాత్రి 9 గంటల సమయంలో దాడి చేసి బీభత్సం సృష్టించారు. గంట సేపు విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. పలు ఇళ్లను తగలబెట్టారు. భయభ్రాంతులైన స్థానికులు ప్రాణాలు అరచేత పెట్టుకుని సమీపంలోని అడవుల్లోకి పరుగులు తీశారు. స్థానిక హెర్మోన్ ద్యూ ఇంగ్లీష్ జూనియర్ హైస్కూలులో టీచర్‌గా పనిచేస్తున్న జో సాంగ్కిమ్‌ను సాయుధులు తుపాకీతో కాల్చివేశారని, అనంతరం సజీవ దహనం చేశారని ఇండిజినస్ ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ (ఐటిఎల్ఎఫ్) తెలిపింది. కాల్పుల్లో జో సాంగ్కిమ్ తొడకు గాయమైందని, ఆమెను సజీవంగా ఇంటిలో వేసి తగలబెట్టారని ఆమె భర్త ఎన్‌గర్థన్‌సాంగ్ ఆవేదనతో చెప్పారు. దాడి, విధ్వంసం జరిగిన మాట నిజమేనని , అయితే ఎవరూ చనిపోయినట్లు సమాచారం లేదని, అయినా దీనిపై దర్యాప్తు జరుపుతామని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. సజీవ దహనానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో రోజంతా వైరల్ అయింది. కాలిమసైపోయిన మహిళ మృత దేహాన్ని పట్టుకుని కొందరు మహిళలు ప్రదర్శన చేస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మహిళ మృతి చెందిందా అనేది నిర్ధారించేందుకు ఫోరెన్సిక్ నిపుణుల బృందాన్ని గ్రామానికి పంపినట్లు అధికారులు తెలిపారు.

## పాలస్తీనా అధ్యక్షుడితో ట్రంప్ చర్చలు..!

హమాస్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో గాజాలో అనేక మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌తో పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ ఫోన్‌లో సంభాషించారు. ఈక్రమంలో న్యాయమైన సమగ్రశాంతి కోసం పనిచేస్తామని మహ్మద్ పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. 'అంతర్జాతీయ నిబంధనల ప్రకారం న్యాయమైన, సమగ్రమైన శాంతిని సాధించేందుకు అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి పనిచేయడానికి అబ్బాస్ సంసిద్ధతను వ్యక్తం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ సైతం యుద్ధాన్ని ఆపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పడానికి సంబంధిత పార్టీలతో కలిసి పనిచేస్తానని ట్రంప్ తెలిపారు ' అని కార్యాలయం పేర్కొంది. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్‌నకు ఈ సందర్భంగా అబ్బాస్ అభినందనలు తెలిపినట్లు వెల్లడించింది. గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్లు విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 1200 మంది మృతి చెందగా.. 250 మందిని మిలిటెంట్లు బందీలుగా తీసుకెళ్లారు. దీనికి ప్రతిస్పందనగా గాజాలోని పాలస్తీనియన్లపై టెల్‌అవీవ్ విరుచుకుపడింది. ఇప్పటివరకు 43 వేల మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ట్రంప్ తన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో శాంతి స్థాపనకు కృషి చేస్తానని, యుద్ధాన్ని వారం రోజుల్లో ఆపేస్తానని హామీ ఇచ్చారు.

## మహిళల దుస్తుల కొలతలు పురుషులు తీసుకోవద్దు



లక్నో : ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. మహిళల దుస్తుల కొలతలను పురుష టైలర్లు తీసుకోకూడదని, అమ్మాయిల శిరోజాలను కత్తిరించే పనులు కూడా చేయకూడదని ప్రతిపాదించింది. ఈ వివరాలను మహిళా కమిషన్ సభ్యురాలు హిమానీ అగర్వాల్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సమావేశంలో కమిషన్ ఈ ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. ఇలాంటి వృత్తుల్లో ఉన్న పురుషులు అమ్మాయిలను అసభ్యంగా తాకుతూ వేధించేందుకు ప్రయత్నించే అవకాశాలున్నందు వల్లే ఈ ప్రతిపాదనలు చేసినట్లు చెప్పారు. ఈ పనులను మహిళలే చేయాలన్నారు. ఈ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. జిమ్, యోగా సెంటర్లలో అమ్మాయిలకు మహిళా ట్రైనర్లే ఉండాలని, జిమ్‌లను తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. స్కూల్ బస్సుల్లో తప్పనిసరిగా మహిళా ఆయా లేదా ఉపాధ్యాయిని ఉండాలని, డ్రామా ఆర్ట్ సెంటర్లలో అమ్మాయిలకు మహిళా డ్యాన్స్ టీచర్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. మహిళల వస్తువులను విక్రయించే దుకాణాల్లో తప్పనిసరిగా మహిళా సిబ్బందే ఉండాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. తమ ప్రతిపాదనలను త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని, ఈ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరతామని పేర్కొన్నారు.

## 'జల్, జంగల్, జమీన్' దోపిడీకి బీజేపీ కుట్ర



రాంచీ: గిరిజనుల నుంచి జల్, జంగల్, జమీన్ (నీరు, అడవి, భూమి)ను దోచుకునేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. జార?ండ్ ఎన్నికలను ఇండియా బ్లాక్, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల మధ్య సైద్ధాంతిక పోరుగా అభివర్ణించారు. శుక్రవారం సిమ్‌దేగా నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, అడవి, నీరు కాషాయపార్టీ, ఆర్ఎస్ఎస్, పెట్టుబడిదారులకు చెందినవని బీజేపీ భావిస్తోందన్నారు. అందుకే ప్రధాని మోడీ మిమ్మల్ని వనవాసీ అని పిలుస్తున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో గిరిజనుల భూములను లాక్కోవాలని బీజేపీ చూస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగంపై నిరంతరం దాడి జరుగుతోందని, రాజ్యాంగాన్ని రక్షించేందుకు ఇండియా బ్లాక్ యత్నిస్తోందని అన్నారు. నోట్ల రద్దు చేసి ఎనిమిదేండ్లయినా ఇంకా నగదు చలామణి అవుతుందని వివరించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కులగణన చేపడతామని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని అన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత జార?ండ్‌లో రాహుల్ పర్యటన ఇది రెండోసారి.

## బ్రెజిల్ విమానాశ్రయంలో సాయుధుల కాల్పులు..

బ్రెజిల్‌లోని సావో పాలో అంతర్జాతీయ విమానాశ్రయంలో సాయుధులు కాల్పులు జరపడంతో ఓ వ్యాపారవేత్త ప్రాణాలు కోల్పోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రెజిల్‌కు చెందిన ఆంటోనియో వినిసియస్ లోపెస్ గ్రిట్జ్‌బాచ్ అనే వ్యాపారవేత్త గ్వారుల్‌హెూస్‌లోని సావో పాలో అంతర్జాతీయ విమానాశ్రయంలోని టెర్మినల్ 2 వెలుపల ఉన్నారు. అదే సమయంలో అక్కడే ఉన్న ఓ కారు నుంచి కొందరు సాయుధులు బయటకు వచ్చి వ్యాపారవేత్తపై కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో అతను మృతిచెందగా, మరో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. గ్రిట్జ్‌బాచ్‌కు ఫస్ట్ క్యాపిటల్ కమాండ్ (పీసీసీ) అనే ఇంటర్నేషనల్ క్రిమినల్ గ్రూప్ నుంచి హత్య బెదిరింపులు వచ్చినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. కాగా ఆ వ్యాపారవేత్తపై పలు మనీలాండరింగ్ ఆరోపణలు కూడా ఉన్నట్లు తేలిందన్నారు. తదుపరి విచారణ కొనసాగుతోందన్నారు. 1993 ఆగస్టులో స్థాపించిన ఫస్ట్ క్యాపిటల్ కమాండ్ (పీసీసీ) అనే ఇంటర్నేషనల్ క్రిమినల్ గ్రూప్‌నకు బ్రెజిల్‌లో అత్యంత భయంకరమైన గ్యాంగ్‌స్టర్ గ్రూప్‌గా పేరుంది. ఇది మాదకద్రవ్యాల మార్కెట్‌లు, స్మగ్లింగ్ మార్గాలు, సాయుధ దోపిడీలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతోంది. ఇందులో దాదాపు 10వేల మంది పని చేస్తున్నట్లు సమాచారం. బ్రెజిల్‌కు పొరుగునున్న పరాగ్వే, దక్షిణ అమెరికా వంటి దేశాల్లోనూ ఈ గ్రూప్ ప్రభావం ఉంది. అంతేకాకుండా బొలీవియన్ కొకైన్ ఉత్పత్తిదారులు, ఇటాలియన్ మాఫియాలకు చెందినవారితో వ్యాపారం చేస్తూ బాంబు దాడులు, హత్యలకు పాల్పడుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ట్రంప్‌నకు పాక్ ప్రధాని ఎక్స్‌లో అభినందనలు..



తాజాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అభినందనలు తెలిపారు. అయితే, ఆయన ఎక్స్ వేదికగా ఈ సందేశం ఇవ్వడం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం పాక్‌లో ఈ సామాజిక మాధ్యమంపై నిషేధం కొనసాగుతున్న వేళ.. ప్రధానే 'ఎక్స్'ను వినియోగించడం గమనార్హం. దీంతో నెట్టింట ఆయనపై వ్యంగ్యాస్త్రాలు వ్యక్తమవుతున్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలిచిన తర్వాత షెహబాజ్ ఈ పోస్ట్ చేశారు. అందులో 'రెండోసారి చరిత్రాత్మక విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు అభినందనలు. పాకిస్థాన్- అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి రాబోయే పాలకులతో కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నాను' అని రాసుకొచ్చారు.

అయితే ఈ పోస్ట్‌కు మైక్రోబ్లాగింగ్ సైట్ 'కమ్యూనిటీ నోట్స్'ను యాడ్ చేసింది. అందులో ప్రధాని షెహబాజ్ పాక్‌లో 'ఎక్స్'ను నిషేధించిన విషయాన్ని గుర్తుచేసింది. వీపీఎన్‌ను ఉపయోగించి ప్రధాని ఎక్స్‌ను యాక్సెస్ చేసినట్లు పేర్కొంది. దీంతో ఈ పోస్ట్ కాస్తా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే ఆయనపై పలువురు నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎక్స్‌ను పునరుద్ధరించకుండా దేశ ప్రధానే దాన్ని వినియోగించడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా సామాజిక మాధ్యమం ఎక్స్‌ను పాకిస్థాన్ నిషేధిస్తున్నట్లు ఆ దేశ సమాచార మంత్రి ప్రకటించారు. బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులు తమ దేశ వ్యతిరేక కార్యకలాపాలను వ్యాప్తి చేసేందుకు ఈ మాధ్యమాన్ని ఉపయోగిస్తున్నట్లు ఆరోపించారు.

# మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

బాస్ కెసిఆర్ పెర్కొన్నారు. బిఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు.

పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు కేసీఆర్. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారు' అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పారబట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. అడగడని పథకాలు కూడా అమలు చేశామన్నారు.

మాకు కూడా తిట్టడం వచ్చు... రౌడీ పంచాయితీలు చేయడం మాకు కూడా తెలుసు... అధికారం ఇచ్చింది తిట్టడానికి కాదు... ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికి అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

"మేం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువ హామీలు అడగకుండానే అమలు చేశాం. చేయలేనివి కూడా



చేస్తామని చెప్పడం మాకు రాదు, తెలియదు. మాకు మాట్లాడడం రాదనుకున్నారా... ఇవాళ మొదలుపెడితే రేపటి వరకు మాట్లాడతా.

ప్రజలను కాపాడాల్సింది పోయి భయపెడతారా? అధికారంలోకి రాగానే వాడ్ని లోపలెయ్యాలి, వీడ్ని లోపలెయ్యాలి అని ఆలోచిస్తారా? అరెస్టులకు భయపడేది లేదు. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది బాధ్యతాయుతంగా ప్రజలకు సేవ చేయాలి. ప్రజలు అధికారం ఇచ్చింది కూల్చడానికి కాదు... నిర్మించడానికి.

బీఆర్ఎస్ శ్రేణులు కంగారు పడాల్సిన పనిలేదు.... మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే. ట్రెండ్ చూస్తే... ప్రజలు బీఆర్ఎస్ పై విశ్వాసంతో ఉన్నారన్న విషయం అర్థమవుతోంది" అంటూ కేసీఆర్ వ్యాఖ్యానించారు

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసారి ఇచ్చారు గులాబీ దళపతి. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారాయన. కాగా, శనివారం నాడు పలు పార్టీలకు చెందిన నాయకులు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రసంగించిన కేసీఆర్.. ఇలా హాట్ కామెంట్స్ చేశారు.

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కేసీఆర్ పూర్తిగా సైలెంట్ అయిపోయారు. పూర్తిస్థాయి ఫలితాలు వెలువడక ముందే.. ఎలక్షన్ రిజల్ట్ ట్రెండ్స్ చూసి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిపోయారు కేసీఆర్. ఆ తరువాత ఇంట్లో పడిపోవడం, ఆస్పత్రిలో ఆపరేషన్, విశ్రాంతి కారణంగా కొన్ని నెలలు ఆయన ప్రజలకు దూరంగా ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ తరఫున ప్రచారం నిర్వహించారు. ఆ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాకపోవడంతో తీవ్ర నైరాశ్యానికి గురయ్యారు కేసీఆర్. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక రోజు సమావేశానికి హాజరైన కేసీఆర్.. ఆ తరువాత మళ్లీ జాడ లేకుండా పోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ప్రజా క్షేత్రంలోకి వచ్చింది లేదు. వచ్చినా మాట్లాడింది లేదు. కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలోనే ఉంటూ.. పార్టీ ముఖ్యనేతలు వచ్చినప్పుడు కలుస్తూ.. వారికి కీలక సూచనలు చేస్తున్నారు. దాదాపు 5 నెలల తరువాత కేసీఆర్ మళ్లీ తన నోరు విప్పి.. పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ విధానాలను తప్పుపడుతూ.. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనంటూ తన పార్టీ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఎన్నిక



ద్యమకారుల ఫోరం మండల కమిటీ నీ శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర,జిల్లా నాయకుల ఆధ్వర్యంలో శనివారం ప్రకటించారు. అధ్యక్షునిగా మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పుసుకూరి లింగస్వామి, ఎడవల్లి కిరణ్, ఓరుగంటి స్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎక్కలదేవి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా దండ మల్లికార్జున్, సంయుక్త కార్యదర్శిగా ఎదురుగట్ల రాములు, కోశాధికారిగా కొండూరు సత్తయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి చంద్రబాబు నాయక్,భువనగిరి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు బత్తిని రవీందర్ గౌడ్ ,రామన్నపేట ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు నోముల శంకర్, వలిగొండ ఉద్యమకారుల ఫోరం మండల మహిళ అధ్యక్షురాలు ఐటి పాముల పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## కులగన సర్వేని పరిశీలించిన ఆర్డీఓ ఉమారాణి.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన కులగన సర్వేను అధికారులు సిబ్బంది పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆర్డిఓ ఉమారాణి అధికారులకు సిబ్బంది తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కులగన సర్వేను ఆర్డిఓ సందర్శించి అధికారులకు సిబ్బందికి కులగన సర్వేపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సౌజన్య, తాసిల్దార్ పి కిరణ్ కుమార్, ఎంపీడీవో భారతి, ఎంపీఎస్ఓ సుగుణ, కార్యదర్శి సట్ల సుప్రజ, సర్వే బృందం వేములపల్లి రామ్మోహన్ రావు, దివ్య, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, రికార్డ్ అసిస్టెంట్ బైరబోయిన ఐలేష్, జిపి సిబ్బంది శఫీర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో ఉద్రిక్తత..

**కరీంనగర్:** హుజురాబాద్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కౌశిక్ రెడ్డి ధర్నా చేపట్టారు. అనుమతి లేకుండా వందలాది ఒక్కసారిగా అంబేడ్కర్ చౌరస్తా వద్దకు చేరుకోవడంతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యేతో సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆయన్ను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. దళిత బంధు రాని వారంతా దరఖాస్తు చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. అయితే రెండో విడత దళిత బంధు ఇవ్వాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే ధర్నా, రాస్తారోకోకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దఎత్తున దరఖాస్తుదారులతో కలిసి హుజూరాబాద్ అంబేడ్కర్ చౌరస్తా వద్దకు ఎమ్మెల్యే చేరుకున్నారు. వారితోపాటు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. అయితే వారిని అడ్డుకునేందుకు హుజురాబాద్, జమ్మికుంట సీఐలు, ఎస్ఐలు తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారిని నిలువరించే ప్రయత్నం చేశారు.

ఈ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితిని అదుపు చేసేందుకు



దళిత బంధు లబ్ధిదారులతోపాటు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు వ్యాన్‌లో ఎక్కించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో వారి మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. దీంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పోలీసులు అతన్ని హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే ఆందోళనకారులను వ్యానులో ఎక్కించి స్టేషన్‌కు తరలించారు. అయితే మహిళా పోలీసులు లేకపోవడంతో మహిళా ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసేందుకు వెనకడుగు వేశారు. అనంతరం మహిళా కానిస్టేబుళ్లను పిచిలించి రోడ్డుపై భైఠాయించిన వారిని అదుపులోకి తీసుకున్నారు. నిరసన నేపథ్యంలో వరంగల్–కరీంనగర్ జాతీయ రహదారిపై దాదాపు గంటపాటు వాహనాలు నిలిచిపోయాయి.

## కుల గణనపై మీ వైఖరేంటి!

పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

**బీజేపీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

"బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి" అని మంత్రి పొన్నం ప్రబాకర్ అన్నారు.

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకోము..**

"మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని పామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కొట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు" అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

## నూతన విద్యా విధానంపై ఏ.యు లో రెండు రోజుల జాతీయ సదస్సు

ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 11 12 తేదీల్లో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు విద్యా విభాగాధిపతి, సదస్సు డైరెక్టర్ డాక్టర్ టి.షారోన్ రాజు తెలిపారు. శనివారం ఉదయం విభాగంలో సదస్సు వివరాలను ఆయన వివరించారు. ఈక్విటీ, డైవర్సిటీ అండ్ ఇంక్లూజన్ ఎన్.ఈ.పీ 2020 ఇష్యూస్, కన్సర్న్స్ అండ్ చాలెంజెస్ అనే అంశంపై రెండు రోజులు సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సహకారంతో సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్ లో 11వ తేదీ సోమవారం నాడు సదస్సును ఏయూ విసి ఆచార్య జి.శశిభూషణరావు ప్రారంభిస్తారని చెప్పారు.

రెండు రోజుల సదస్సులో భాగంగా నూతన విద్యా విధానం 2020 అమలు అనంతరం అంశాలు నిపుణులు చర్చిస్తారు. ప్రధానంగా నాణ్యత కలిగిన టీచర్ల శిక్షణ అవసరాన్ని సూచించడం , గ్రామీణ ప్రాంతాల, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సైతం నూతన విద్యా విధానం అందుబాటులో ఉండే విధంగా చూడటం, వైవిధ్యమైన విద్యార్థుల కోసం అనుకూలమైన నూతన పాఠ్యక్రమం అభివృద్ధి తదితర అంశాలను ఈ సదస్సులో నిపుణులు చర్చిస్తారు.

# 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవాలు

ఈ విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం? ఉప ముఖ్యమంత్రి భట్టి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమై.. ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపి? రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామన్న మల్లు భట్టి విక్రమార్క.. ఏడాది పాలనలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. దేశంలోని మరే రాష్ట్రంలో లేని తీరుగా విప్లవాత్మక మర్పులకు శ్రీకారం చుట్టామని, అంచనాలకు మించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. ఈ విషయాల్ని ప్రజలందరి ముందు ఉంచేందుకు.. ఈ వేడుకల్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలను కలుపుకుని.. 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నామన్న భట్టి విక్రమార్క, ఈ ఏడాదిలో ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాల రూపకల్పన జరగాలని నిర్దేశించారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలైన మహిళలకు ఆర్టీసీలో బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు, ఇందిరా మహిళా శక్తి తదితర పథకాలతో



పాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజల్లోకి తీసుకువెళతామని చెప్పారు.ఇప్పటికే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో 50 వేల ప్రభుత్వ కొలువులు కల్పించామన్న భట్టి, రూ. 18 వేల కోట్ల వ్యవసాయ రుణాల్ని మాఫీ చేసామని, మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని చెప్పారు.భారత ప్రథమ ప్రధాని, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు నాడు ఈ ఉత్సవాలను ప్రారంభిస్తామన్న భట్టి విక్రమార్క, రాష్ట్రంలో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలకు రూపకల్పన చేయనున్నట్లు వెల్లడించారు. ఉత్సవాల ముగింపు రోజైన డిసెంబర్ 9 న భాగ్యనగరంలో.. వేలాది మంది కళాకారులతో ప్రదర్శనలు చేస్తామని, ప్రత్యేక లేజర్ షో లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఆ రోజే గ్రూప్– 4 పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేయనున్నట్లు తెలిపారు. అదేరోజు? వివిధ శాఖల పాలసీలను ప్రకటించనున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా.. పరిశ్రమల ఏర్పాటుకు నూతన ఒప్పందాలు కుదుర్చడం, స్పోర్ట్ యూనివర్సిటీకి శంకుస్థాపన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు భట్టి వివరించారు. 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారా మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క? ఉస్మానియా ఆసుపత్రి.భవన నిర్మాణానికి శంకుస్థాపన సైతం ఉత్సవాల సమయంలోనే ఉండనున్నట్లు వెల్లడించారు. వీటిలో పాటే? రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం సహా.. శాంత్ర భద్రతల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు తెలిపేలా? వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని సంబంధిత శాఖల కార్యదర్శులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ భేటీకి.. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సహా.. రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య పుంజాల, ప్రజాకవి జయరాజ్, వివిధ శాఖల కార్యదర్శులు హాజరయ్యారు.

# మళ్లీ జలవివాదం

**నల్గొండ :** తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జలవివాదం రేగింది. నాగార్జున సాగర్ రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం తెలంగాణ సిబ్బంది డ్యాం వద్దకు వెళ్లగా.. అక్కడి ఆంధ్రప్రదేశ్ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. 'తెలంగాణ వారికి మీకు ఇక్కడేం పని?' అంటూ వారిని అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించారు. దీంతో మరోసారి రెండు రాష్ట్రాల మధ్య రచ్చకు అజ్యం పోసింది..మరోసారి ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదం మొదలైంది. ప్రతిరోజు తెలంగాణ డ్యాం సిబ్బంది రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ ను నోట్ చేసుకుంటారు. యధావిధిగా శనివారం(నవంబర్ 9) రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం వెళ్లిన తెలంగాణ సిబ్బందిని ఆంధ్ర సిబ్బంది ఆదుకోవడంతో మరోసారి ఈ వివాదం కలకలం రేపింది. నాగార్జునసాగర్ డ్యాంపై నీటి మంటలు ఇంకా చల్లారడం లేదు. కొంత కాలంగా తరచు వివాదాలకు కేరాఫ్ గా నాగార్జునసాగర్ డ్యాం మారుతోంది. గత ఏడాది నవంబర్ 28న సాగర్ డ్యాం పై ఎరువు రాష్ట్రాలకు చెందిన పోలీస్ బలగాలు మోహరించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర జల సంఘం శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల వద్ద భారీగా బలగాలను మోహరించింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తెలంగాణ ప్రభుత్వానికి, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీ ప్రభుత్వాన్ని కేంద్ర జల సంఘం అప్పగించింది. తాజాగా నాగార్జునసాగర్ లో ఈ వివాదం మరోసారి తలెత్తింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794